మా కలం - సామాన్యుడి బలం
# నంది పత్రిక
జాతీయ తెలుగు దిన పత్రిక
RNI-APTEL/2023/88162
GSTIN 37AMRPM5719R1ZX
ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 22 | గురువారం 22 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3



## మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

### కర్రెగుట్టలో వెలిసిన సిఆర్‌పిఎఫ్ క్యాంప్

దశాబ్దాలుగా మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా, వారి ఆయుధ కర్మాగారాలకు , ముఖ్య నాయకులకు షెల్టర్ జోన్‌గా ఉన్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు పోలీసుల అధీనంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంలో భాగంగా, వెంకటాపురం మండలం పామునూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్.ఓ.బి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు.




2లో

# ఏపీ బ్రాండింగ్ దావోస్!

దావోస్ వేదికగా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు
రాష్ట్రం గురించి ప్రపంచ పారిశ్రామిక రంగం చర్చ
మాది పరిశ్రమల స్నేహపూర్వక ప్రభుత్వం
'ఈజ్ ఆఫ్' నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
పెట్టుబడులతో వచ్చినవారికి తక్షణమే అనుమతులు
విశాఖకు గూగుల్ రాక గొప్ప ముందడుగు
మంత్రి లోకేశ్ చొరవతో సాధించగలిగాం
సంస్కరణలతోనే యువతకు ఉపాధి: సీఎం
అంతర్జాతీయ మీడియాతో బాబు మాటామంతీ

పెట్టుబడుల ఆకర్షణకు, నూతన ఆవిష్కరణలకు దావోస్ అద్భుత వేదిక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దావోస్ పర్యటనలో మూడో రోజు బుధవారం ఆయన అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ప్రభుత్వ పాలసీల గురించి వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీని, ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్‌ను బ్రాండింగ్ చేసేందుకు ప్రపంచ ఆర్థిక సదస్సును తాను వేదికగా ఉపయోగించుకుంటున్నానని అన్నారు. "రాష్ట్రానికి బ్రాండింగ్ వస్తే పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధి జరిగితే పేదలకు సంక్షేమం అందించవచ్చు. సింగపూర్ మాజీ అధ్యక్షుడు లీ క్వాన్ యూ , మలేషియా మాజీ అధ్యక్షుడు మహాతీర్ మహ్మద్ నాకు స్ఫూర్తి. పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడంతో పాటు ఉత్పత్తి వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక రాష్ట్రాభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలోఅప్ వల్లే ఈ పెట్టుబడులు సాధించగలిగాం. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే గూగుల్ పెట్టుబడులపై లోకేశ్ సంప్రదింపులు ప్రారంభించారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. టెక్నాలజీ, టెలికాం, విద్యుత్తు, ఏవియేషన్, నేషనల్ హైవేస్ రంగాల్లో చేపట్టిన సంస్కరణలతో దేశ దశ దిశా మారిపోయింది. 30 ఏళ్ల కిందట దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. నేడు ప్రతి రంగంలోనూ దేశం అద్భుత పురోగతి సాధిస్తోంది. అప్పుడూ ఇప్పుడూ సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నాం. ఈ సంస్కరణలే రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పిస్తున్నాయి" అని చంద్రబాబు అన్నారు.

## పరిశ్రమలకు ఆంధ్రా అనుకూలం



కనెక్టివిటీకి అనువుగా పోర్టులు.. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి పలు అవకాశాలు
దావోస్‌లో పారిశ్రామికవేత్తలతో లోకేశ్

2లో

దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో రాష్ట్ర మంత్రి లోకేశ్ బుధవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, సమకూరుస్తున్న వసతులను వివరించారు. సుదీర్ఘ కోస్తా తీరం, పోర్టులు పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. పోర్టులకు అనుసంధానంగా ఉండే ఏపీ పారిశ్రామిక నోడ్‌లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. జెరా గ్లోబల్ సీఈవో యుకియా కానితో లోకేశ్ భేటీ అయ్యారు. గ్రీన్ అమ్మోనియా తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆయన్ను కోరారు.

## నాకేదైనా జరిగితే ఇరాన్ ఔట్



2లో

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక

## జనసేన కార్యకర్త ఇంటికి పవన్



ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి పరామర్శ ప్రమాదబీమా చెక్కు అందచేత

2లో

## ఏసిబికి చిక్కిన హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

### వందకోట్ల ఆస్తులు గుర్తింపు.. కొనసాగుతున్న విచారణ

## 2లక్షల కోట్ల పెట్టుబడులు.. 5 లక్షల ఉద్యోగాల కల్పన



### రూ.1000 కోట్లతో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఫండ్
### తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీని ఆవిష్కరించిన సీఎం

తెలంగాణను 'లైఫ్ సైన్స్‌స'కు అడ్డాగా మార్చేలా కృషి చేస్తోంది. అత్యంత అధునాతమైన సదుపాయాలు, మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, ప్రపంచ స్థాయి సంస్థల భాగస్వామ్యంతో తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇందుకోసం "తెలంగాణ నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026–2030"ని రూపొందించింది. దీనిని దావోసలో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆ పాలసీలో లైఫ్ సైన్సెస్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంచుకున్న మార్గాలు, ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలను ప్రభుత్వం వివరించింది.

## మళ్లీనా..!



మార్కెట్ విలువ పెంపుపై సబ్ రిజిస్ట్రార్లు తర్జనభర్జన
ఏడాది క్రితమే ఒకసారి పెంచిన కూటమి ప్రభుత్వం
ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నాయంటున్న అధికారులు
మళ్లీ పెంచితే రిజిస్ట్రేషన్లపై ప్రభావం

2లో

# అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం



కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
వైకాపా ఉండగా రోజుకో బటన్ నొక్కే వాడిని
ఇక ఏడాదిన్నర తరవాత పాదయాత్రతో ప్రజల్లో ఉంటా
ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి పరాభవం తప్పదు
ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో భేటీలో జగన్ వెల్లడి

2లో

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఏలూరుతోనే పాదయాత్ర మొదలవుతుందని అన్నారు. ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి జయ ప్రకాశ్, కారుమూరి సునీల్, కార్యకర్తలు హాజరయ్యారు.

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం
ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2లో




సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ్ర÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని

# పరిశ్రమలకు ఆంధ్రా అనుకూలం

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లోకార్బన్ అమ్మోనియా సరఫరా చేయడానికి రాష్ట్రంలో మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని యుకియా కానికి లోకేశ్ సూచించారు. పారిశ్రామిక వినియోగదారులకు అవసరమైన క్లీన్ ఎనర్జీ కోసం రాయలసీమలో సౌర, పవన హైబ్రీడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని కోరారు. పునరుత్పాదక ఇంధన వనరులు, లిక్విడ్ నైట్రోజన్, లోకార్బన్ అమ్మోనియా తయారీకి అనుకూలంగా ఏపీ ఉంటుందన్నారు. అమ్మోనియా యాంకర్ పరిశ్రమలకు ఏపీ అనువైనదన్నారు. థర్మల్ ప్లాంట్లలో అమ్మోనియా కోఫైరింగ్‌ను పరిశీలించడానికి పైలట్ ప్రాజెక్టును చేపట్టాలని సూచించారు. యుకియా కాని మాట్లాడుతూ.. భవిష్యత్తులో క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లోని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చెయిన్‌లను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

**డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి** ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అవరోధాలు, డేటా ఇంటెలిజెన్స్, ఫిన్‌టెక్ ఆర్అండ్‌డీపై విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కామత్‌ను లోకేశ్ కోరారు. రాష్ట్ర ఎంటర్‌ప్రెన్యూషిపలను ప్రోత్సహించడం, ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడానికి లీడ్ మెంటార్‌గా వ్యవహరించాలని సూచించారు. దేశంలో మొదటిసారిగా మల్టిపుల్ డెలివరీ చానెళ్ల ద్వారా పాఠశాల నుంచి కళాశాల దాకా రాష్ట్ర వ్యాప్తంగా ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమాన్ని రూపొందించి, అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని లోకేశ్ కోరారు. దీనికి నిఖిల్ కామత్ సానుకూలంగా స్పందించారు. కడప స్టీల్ ప్లాంట్ పనులు త్వరగాప్రారంభించండి: కడప స్టీల్ ప్లాంట్‌ను త్వరితగతిన ప్రారంభించాలని జెఎసడబ్ల్యూ ఎండీ పార్థ్ జిందాల్‌ను మంత్రి లోకేశ్ కోరారు. అలాగే రాష్ట్రంలో పెయింట్స్ తయారీ ప్లాంటును స్థాపించాలని విజ్ఞప్తి చేశారు. దావోసలో కలిసిన సందర్భంగా కడప స్టీల్ ప్లాంట్ భూమిపూజ, పనుల షెడ్యూల్‌పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో ఇప్పటికే బర్జర్, ఏసియన్ వంటి కంపెనీల కార్యక్రమాలు సాగుతున్నాయని వివరించారు. రాష్ట్రంలో డెకరేటివ్, ఇండస్ట్రియల్ పెయింట్స్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని జిందాల్‌ను కోరారు. జేఎసడబ్ల్యూ-ఎల్జీ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయతలబెట్టిన బ్యాటరీ తయారీ యూనిట్‌ను శ్రీసిటీ లేదా విశాఖలో ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. జేఎసడబ్ల్యు గ్రూప్ చేపట్టిన వారసత్వ కట్టడాల దత్తత కార్యక్రమంలో భాగంగా ఏపీలోని గండికోట, ఉండవల్లి గుహలు వంటి వారసత్వ ప్రదేశాలను తీసుకోవాలని కోరారు. ఈ ప్రతిపాదనపై చర్చించి త్వరలోనే




నిర్ణయాన్ని ప్రకటిస్తానని జిందాల్ వెల్లడించారు.

**ప్రాజెక్టులు వేగవంతం చేయండి** విశాఖ భాగస్వామ్య సదస్సులో బ్రూక్‌ఫీల్డ్ కంపెనీతో జరిగిన ఒప్పందంలో దావోస్ కేంద్రంగా మరో అడుగు ముందుకు పడింది. ఆ కంపెనీ ప్రెసిడెండ్ కానర్ టెస్కీతో లోకేశ్ బుధవారం సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా 12 బిలియన్ డాలర్ల ఒప్పందాలకు సంబంధించి చర్చలు జరిపారు. ఫాస్ట్‌ట్రాక్ మోడ్‌లో ఆ ఒప్పందాలను కార్యరూపం దాల్చేలా చూడాలని లోకేశ్ కోరారు. అలాగే పోర్టు ఆధారిత ఇండిస్ట్రియల్ క్లస్టర్లలో ఎనర్జీ స్టోరేజీ, సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులపై వీరి మధ్య చర్చ జరిగింది. బ్రూక్‌ఫీల్డ్ ప్లాట్‌ఫామ్ ఆధారంగా ఏపీలో నిర్మాణమయ్యే యాక్సిస్ ఎనర్జీ, ఎవ్రాన్ ప్రాజెక్టులపైనా వారు చర్చించారు. బ్రూక్‌ఫీల్డ్ లాంటి కంపెనీ రావడం ఏపీకి పెద్ద ఉత్సాహాన్ని ఇస్తుందని లోకేశ్ చెప్పారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల పక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# జనసేన కార్యకర్త ఇంటికి పవన్

రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసేన కార్యకర్త వసంతరాయలు కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. పార్టీ క్రియాశీల బీమా చెక్‌ను మృతుని కుటుంబానికి స్వయంగా అందజేశారు. ఈ మేరకు ఆయన కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం పెద చందాల గ్రామంలో బుధవారం పర్యటించారు. చందు వీర వెంకట వసంతరాయలు ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన జీవించి ఉండగానే అవయవదానానికి అంగీకరించారు. ఆయన మరణించినప్పటికీ ఆరుగురిలో సజీవంగా ఉంటారని పవన్ చెప్పారు. వారి కుటుంబానికి ప్రభుత్వం సహా తాను బాసటగా ఉంటానని పవన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు పవన్‌తో పాటు ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, రామకృష్ణ, విక్కుర్తి శ్రీనివాస్.. వసంతరాయలు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జులైలో వసంతరాయలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కుటుంబసభ్యులు వసంతరాయలు అవయవాలను దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. అంత బాధలోనూ కుటుంబ సభ్యులు మంచి నిర్ణయం తీసుకున్నందుకు నా ధన్యవాదాలు. నేను స్వయంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పేందుకు వచ్చాను. వారి కుటుంబానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అండగా నిలబడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా వారికి చేయూతను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాను. వసంతరాయలు బిడ్డకు వినికిడి లోపం ఉన్నందున ఆపరేషన్ ఉచితంగా చేయించేలా చర్యలు తీసుకుంటాం. టీటీడీ ద్వారా ఆస్పత్రిలో చికిత్సకు ఏర్పాట్లు చేస్తాం. నా రాక సందర్భంగా స్వాగతం పలికిన కూటమి నేతలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

## ఎసిబికి చిక్కిన హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

తెలంగాణలో అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏసీబీ, తాజాగా హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసంలో సోదాలు నిర్వహించి మరో భారీ కుంభకోణాన్ని వెలుగులోకి తెచ్చింది. ఒక ఫైల్ ప్రాసెసింగ్ కోసం లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీ అధికారులకు చిక్కిన వెంకట్ రెడ్డి అక్రమ సామ్రాజ్యం వందల కోట్లలో ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. హైదరాబాద్, నల్గొండ, మిర్యాలగూడ , హన్మకొండలోని ఆయనకు సంబంధించిన నివాసాల్లో ఏకకాలంలో నిర్వహించిన ఈ సోదాల్లో సుమారు 100 కోట్ల విలువైన అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. ఈ సోదాల్లో అధికారులు విస్తుపోయే రీతిలో ఆస్తులను కనుగొన్నారు. ఎల్‌బీ నగర్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో రెండు విలాసవంతమైన విల్లాలు, వివిధ ప్రాంతాల్లో 10 ప్లాట్లు , 14 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వెంకట్ రెడ్డి నివాసం , బ్యాంక్ లాకర్ల నుండి సుమారు 2 కిలోల బంగారం, 0 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్‌ను అధికారులు గుర్తించారు. తన అధికారిక పదవిని అడ్డం పెట్టుకుని బినామీల పేరుతో భారీగా ఆస్తులు కూడబెట్టిన ఈ అధికారి వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ప్రస్తుతం ఏసీబీ అధికారులు దాడులను ముగించి, స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా విచారణను వేగవంతం చేశారు.

# అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్‌కు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచె÷-లలెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని అన్నారు. ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈరోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా అబద్దాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్

కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్దాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఇక, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిది క్వార్టర్లు పెండింగ్‌లో పెట్టారు. రూ.5600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. వసతి దీవెన కింద రూ.2200 కోట్లు బకాయి పెట్టారు. ఆరోగ్య శ్రీ కనుమరుగు చేశారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశపెడితే.. వాటిని ఇవాళ పడకేయించారు. ఇప్పుడు టీడీపీకి, డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, మూడు గంటలైనా రావడం లేదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో పెద్ద కుంభకోణానికి తెరతీశారు. మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూర్తైన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి ఇవ్వడమే కాకుండా, రెండేళ్ల పాటు జీతం కూడా చెల్లిస్తారట. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. ఇంకా నిర్వహణ ఖర్చు ప్రభుత్వానిది. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి వెళ్తాయి. ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిని, మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం కాగా, తాజాగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలను కూడా నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు. ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అదే అనుకుంటే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా?. అన్నింటా విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతు నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు.

# 2లక్షల కోట్ల పెట్టుబడులు..5 లక్షల ఉద్యోగాల కల్పన

దాని ప్రకారం.. 2030 నాటికి దాదాపు రూ.2లక్షల కోట్ల (25 బిలియన్ డాలర్లు) పెట్టుబడులను ఆకర్షించడం, అలాగే ఈ రంగంలోనే సుమారు 5 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్ ఫండ్, నైపుణ్యాభివృద్ధి, వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్, లైఫ్ సైన్సెస్ గ్రిడ్, మెడిక ల్ డివైజ్ పార్క్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా పలు అంశాలతో పాలసీని రూపొందించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో లైఫ్ సైన్సెస్ రంగం వాటాను మరింత పెంచేలా ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్రస్తుతం రూ.73వేల కోట్లుగా ఉన్న పెట్టుబడులను వచ్చే ఐదేళ్లలో రూ.2లక్షల కోట్లకు తీసుకెళ్లా లని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అవసరమైన భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన స్టాంప్ డ్యూటీని 100 శాతం రాయితీగా ఇవ్వనున్నారు. మరోవైపు పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకున్న విద్యుత్‌కు చెల్లించిన మొత్తంలో(మొదటి 5 ఏళ్ల కాలానికి)యూనిట్‌కు ఒకటి నుంచి రెండు రూపాయల వరకు రీయంబర్స్‌మెంట్ చేయనున్నట్టు పాలసీలో పొందుపర్చారు.

**మూలధన పెట్టుబడిపై రాయితీలు..** కంపెనీలకు మూలధన పెట్టుబడి పై వివిధ స్లాబుల్లో రాయితీలను ఇవ్వనున్నారు. అలాగే కంపెనీలు ఉత్పత్తిని ప్రారంభించి, వ్యాపారం మొదలయ్యాక కంపెనీలు పెట్టిన మూలధన పెట్టుబడి తిరిగి వచ్చే వర కు లేదా మొదటి 5-7 ఏళ్ల వరకు రాష్ట్ర వస్తు-సేవల పన్నును ప్రభుత్వం తిరిగి చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగ భద్రత కింద ఉద్యోగులకు కంపెనీ చెల్లించే ఈపీఎఫ్‌లోనూ ప్రభుత్వం కొంత సాయం అందించనుంది. ఇక డేటా ఆధారిత ఆరోగ్య సేవలు, గోప్యతా ప్రమాణాలు, డిజిటల్ హెల్త్ రికార్డులు, స్టార్టప‌లు, ఇతరత్రా పరొఖీశోధనల కోసం రూ.100 కోట్ల ప్రారంభ నిధి ప్రారంభం, దీనిని భవిష్యత్‌లో రూ.1000 కోట్ల వరకు విస్తరించేలా ప్రత్యేక లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే భవిష్యత్ మానవ వనరుల తయారీ కోసం 'తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సస'ను కూడా ఏర్పాటుచేయనున్నారు. లైఫ్ సైన్సెస్ పార్కుల్లో 24 గంటలపాటు కార్యకలాపాలకు అనుమతిని ఇవ్వనున్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమిని రాయితీ ధర కింద అందించనుంది. మౌలిక సౌకర్యాలను కల్పి ంచనుంది. భారత్ ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫార్మాసిటీని ఏర్పాటుచేయ నున్నట్టు పాలసీలో పేర్కొన్నారు. మొత్తంగా 2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోనే టాప్ ఐదు లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిపడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పాలసీని రూపొందించింది.

# నాకేదైనా జరిగితే ..ఇరాన్ ఔట్

ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ (ఎసజీని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**మలుగు జిల్లా బ్యూరో, జనవరి 21, ( నంది పత్రిక )** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లుప్రణాళికా బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రెయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ములుగు కొత్త మున్సిపాల్టీ లో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి

మునిసిపాలిటీ పరిధిలో అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ఆర్టీసీ కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహణ

### ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని అవగాహన కార్యక్రమం

### వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను



**ములుగు జిల్లా బ్యూరో జనవరి 21( నంది పత్రిక )** ఆర్టీసీ కళాబృందం ద్వారా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ దర్శనం విజయభాను యొక్క ఆదేశానుసారం కళాబృందం నేడు ములుగు జిల్లాకు రావడం జరిగింది ములుగులోని పాత బస్టాండు కొత్త బస్టాండు మదనపల్లి జగ్గన్నపేట పత్తిపల్లి దేవగిరి పట్నం ప్రజలకు మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ములుగు పాత బస్టాండ్ నుంచి స్పెషల్ క్యాంపు ద్వారా 40 బస్సులు మేడారంకు 24 గంటలు తిప్పబడతా ఉంటాయి 28, 29,30,31 తేదీలలో ములుగు చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల ప్రజలందరూ కూడా ములుగుకు వచ్చి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అలాగే మగవారికి 160 రూపాయల టికెట్ మహిళలకు ఆధార్ కార్డు ద్వారా మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది కావున ఆర్టీసీ బస్సులో సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరుకుంటూ అలాగే ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం అంతే కాకుండా మేడారం జాతరకు నాలుగైదు కిలోమీటర్ల దూరంలోనే ప్రైవేటు వాహనాలను ఆపేస్తారు అదే ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తే గద్దెలకు చేరువగా దింపడం జరుగుతుంది కావున ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా సుఖవంతంగా శుభప్రదంగా ప్రయాణం చేసి మొక్కులు అప్పజెప్పుకొని అమ్మవార్ల దీవెనలు పొంది తిరిగి ఆర్టిసి బస్సులోనే క్షేమంగా వారి వారి గమన స్థానాలకు చేరుకోవాల్సిందిగా ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కళాకారులు సాంబయ్య,రాజు,రమేష్, కేర్ టేకర్ మోహన్ పాల్గొన్నారు

# మళ్లీనా..!

భూముల మార్కెట్ విలువను పెంచేం దుకు రిజిస్ట్రేషన్ శాఖ సిద్ధమైంది. ఏడాది క్రితం ధరలను పెంచారు. మళ్లీ పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందంటూ సబ్ రిజిస్ట్రార్‌లు మల్లగుల్లాలు పడుతున్నారు. భూముల మార్కెట్ విలువ పెంపుపై మార్గ దర్శకాల కోసం చూస్తున్నారు. భూముల మార్కెట్ విలువ పెంపును పట్టణాలకే పరిమితం చేయనున్నారు. అర్బన్ పరిధిలో పెంచాలంటూ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికా రులు మెమో జారీ చేశారు. జిల్లాలో భూములన్నీ ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలోకి వస్తున్నాయి. దీంతో కేవలం మున్సిపాలిటీలకు పరిమితం చేయాలా లేదంటే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మొత్తానికి అమలు చేయాలా అనే విషయం పై సబ్ రిజిస్ట్రార్‌లలో సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ అయితే దీనికి తెరపడనుంది. రిజిస్ట్రేషన్ శాఖలో మాత్రం గ్రామీణ, అర్బన్ ప్రాంతాలుగానే పరిగణిస్తూ ఇప్పటి వరకు మార్కెట్ విలువను పెంచు తున్నారు. దీంతో ఈసారి పెంపు అనివార్య మైతే పట్టణ పరిధిలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. పట్టణాల్లో ఇప్పటికే అధిక ధరలు అమలులో ఉన్నాయి. రిజిస్ట్రేషన్‌లు కావడం లేదంటూ సబ్‌రిజిస్ట్రార్‌లు బెంబేలెత్తిపోతున్నారు. **రోజువారీ లక్ష్యాలు** ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖలో రోజువారీ లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. రిజిస్ట్రేషన్ డీఐజీ స్థాయి అధికారి సబ్ రిజిస్ట్రార్‌లతో సంప్ర దించే పరిస్థితి నెలకొంది. ఫలితంగా రోజు వారీ ఆదాయంపై సబ్ రిజిస్ట్రార్‌లు దృష్టి పెడుతున్నారు. అయినా సరే లక్ష్యాలను చేరుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పట్టణాల్లో రిజిస్ట్రేషన్‌లు తగ్గుము ఖం పట్టాయి. రియల్‌ఎస్టేట్ అంతంతమా త్రంగానే ఉంటోంది. కేవలం వ్యక్తిగత నిర్మా ణాలు మాత్రమే చేపడుతున్నారు. పట్టణా ల్లో అపార్ట్‌మెంట్లు నిర్మిస్తే అమ్మకాలు జరగడం లేదు. గతంలో భీమవరం పట్టణంలోనే అపార్ట్‌మెంట్‌లకు మంచి క్రేజ్ ఉండేది. ఇప్పుడది తగ్గింది. అన్ని పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో రిజిస్ట్రేషన్ అంతగా ఉండడం లేదు. చిన్నపాటి రిజిస్ట్రేషన్‌లు మాత్రమే జరుగుతున్నాయి. గతంలో లేఖరులకు చేతినిండా పని ఉండేది. ఇప్పుడు వారికి పనితగ్గింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ తాకిడి తగ్గింది. ఇటువంటి పరిస్థితుల్లో మళ్లీ ధరలు పెంచితే ఆ ప్రభావం రియల్ ఎస్టేట్‌పై పడతుందుని గుబులు చెందుతున్నారు.

గురువారం 22 - 01 -2026

# అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి





## కలెక్టరేట్ లో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్

## అరకు కాఫీ కి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు

## అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించి ఆరోగ్యంగా జీవించాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 21 ( నంది పత్రిక ) అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ హాల్ ఆవరణంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ,జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ లతో కలిసి అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అరకు కాఫీకి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇది మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి అవుతుందని మొదటగా రాష్ట్రంలోని ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ అరకు కాఫీకి అలవాటు పడే విధంగా చూడాలన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని చాలామంది అరకు కాఫీని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎంతో రుచికరంగా ఉండే అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించాలన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వారికి కలెక్టరేట్లో స్థలం ఇచ్చి అరకు టీ స్టాల్ కొరకు లోన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. అరకు కాఫీ స్టాల్ నిర్వాహకులు కాఫీని క్వాలిటీగా రుచికరంగా చేసి ప్రజలకు విక్రయించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ప్రతి ఒక్కరూ అరకు కాఫీని సేవించి ఆరోగ్యంగా జీవించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరి మన్ననలు ప్రశంసలు పొందిన అరకు కాఫీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయించాలని సూచించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో డిఆర్డిఏ, హార్టికల్చర్ వారి సపోర్టుతో ఈ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అరకు కాఫీ యూనిట్ కాస్ట్ మొత్తం 6 లక్షలు కాక అందులో 35% సబ్సిడీ ఇస్తూ మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేయించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వస్తున్న ప్రజలందరూ అరకు కాఫీ ని రుచి చూసి రూరల్ లవ్లీ వుడ్ ఆక్టివిటీస్ కు సపోర్టు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# భూ సంబంధిత రికార్డులను కచ్చితంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యం:

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె రాహుల్ కుమార్ రెడ్డి





భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక భూ సంబంధిత రికార్డులను పారదర్శకంగా కచ్చితంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు భూ సంబంధిత సేవల అమలును పర్యవేక్షించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం కాళ్ల మండలం కోనాలపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులుతో మాట్లాడి పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించి ఈ కేవైసీ పూర్తి చేయవలసిన రైతులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు గోకరాజు శ్రీనివాసరాజు ఈకేవైసి పట్టాదారు పాసుపుస్తకాలు వివరాలను పరిశీలించారు. పాసు పుస్తకాల్లో నమోదైన భూ విస్తీర్ణ ఖాతా నంబర్లు, యజమాని పేరు, ఆధార్ అనుసంధానం, తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులతో మాట్లాడారు. పట్టాదారు పాస్ పుస్తకాలను భూ సంబంధిత రికార్డులను పారదర్శకంగా కచ్చితంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ క్రమంలో పట్టాదారు పాసు పుస్తకముల ఈకేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని రైతులకు సూచించారు. ఈకేవైసీ కోసం రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు, బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. సమీపంలోని గ్రామ వార్డు సచివాలయంలో ఈ కేవైసీ చేయించుకోవచ్చని అన్నారు. రైతులు మధ్యవర్తులను ఎవర్ని ఆశ్రయించవద్దని అన్నారు. నేరుగా అధికారికంగా గ్రామ సచివాలయంలో మాత్రమే వివరాలను నమోదు చేయించుకోవాలని అన్నారు. రైతులకు సందేహాలు ఉంటే సంబంధిత రెవిన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. రైతులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఈకేవైసీ పూర్తిచేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంలో తహసిల్దార్ సుందర్ సింగ్, సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న పశువైద్య శిబిరాలు





బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 21 : బండి ఆత్మకూరు మండలంలో ఈనెల 19 నుండి ప్రారంభమైన ఆరోగ్య పశు వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. బుధవారం భోజనం గ్రామంలో పశు వైద్య శాఖకు చెందిన సిబ్బంది శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో 63 పెద్ద పశు వులకు 45 దూడలకు 310 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించారు. 195 పశువులకు బొబ్బర వ్యాధికి సంబంధించిన టీకాలు వేశారు 36 పశువులకు గర్భ సంబంధిత పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష,ఆహాలు అర్జున్,జయ శ్రీ, గోపాలమిత్ర శంకరులు పాల్గొన్నారు.

**సోమయాజుల పల్లెలో** సోమయాజుల పల్లె గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 62 పెద్ద పశువులకు, 34 దూడలకు, 164 గొర్రెలకు మరియు మేకల కు నట్టల నివారణ మందులను త్రాగించారు. 27 పశువులకు గర్భకోశ వ్యాధులను, 32 సాధారణ పరీక్షలను నిర్వహించారు. 16 పశువులకు జీవిత బీమా సౌకర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి జోష్న, పారా సిబ్బంది సాయి చందు తో పాటు ఏ హెచ్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కి వీడ్కోలు



వై ఎస్ ఆర్ కడప, చీఫ్ బ్యూరో జనవరి 21: నంది పత్రిక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ఒకరోజు పర్యటన ను ముగించుకొని బుధవారం ఉదయం 7.50 గం.లకు స్టేట్ గెస్ట్ హౌస్ నుండి తిరుపతి కి బయలు దేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారు సాదర వీడ్కోలు పలికారు. స్టేట్ గెస్ట్ హౌస్ నందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తిరుపతికి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు

# అర్హులైన జర్నలిస్ట్ లకు అండగా ఉంటా

## - మంత్రి ఎన్ ఎం డి ఫరూక్

### అర్హులైన జర్నలిస్ట్ లకు తాను అండగా ఉంటానని రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు.



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 21 ( నంది పత్రిక ) నంద్యాల చాబోలు రోడ్డులోని జర్నలిస్ట్ కాలనీలో సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఆర్ షరీఫ్ కుమారుడు వివాహ కార్యక్రమంకు మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్ట్ కాలనీలో సమస్యలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిష్టుల సంక్షేమ, అభివృద్ధికి కృషి చేస్తుందని, నంద్యాలలో తాను జర్నలిస్ట్ సంక్షేమం కోసం మొదటి నుంచి పనిచేస్తున్నానని, చాబోలు రోడ్డులోని విలేకరుల కాలనీలో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. మంత్రి ఫరూక్ వెంట నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్. ఇంతియాజ్ అహమ్మద్, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఇలియాస్, సీనియర్ జర్నలిస్టులు ముస్తఫా, ఉస్మాన్ బాషా, ఎస్ ఆర్ షరీఫ్, యం. వి. రమణారెడ్డి, చింతలపల్లి వాసు, పాల్గొన్నారు.



# రథ సప్తమిని విజయవంతం చేయండి



## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

తిరుమల చిప్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన స్ఫూర్తితో జనవరి 25వ తేదిన జరగనున్న రథ సప్తమిని కూడా అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో బుధవారం ఉదయం ఆయన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా మరియు టీటీడీ అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మరియు పోలీసు, టీటీడీ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయడం వల్లే శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం చేశామన్నారు. తద్వారా భక్తులు సంతృప్తి పడేలా సౌకర్యవంతమైన దర్శనం, మెరుగైన సదుపాయాలు కల్పించామని తెలిపారు. రథ సప్తమి రోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, బయట ప్రాంతాల్లో నిరంతరాయంగా భక్తులకు అన్న ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతకు పెద్ద పీట వేయాలని, టీటీడీ భద్రత విభాగం, జిల్లా పోలీసు యంత్రాంగం సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులతో కలిసి క్రమశిక్షణతో భక్తులకు ఇబ్బంది లేకుండా సేవలు అందించాలని కోరారు. రథ సప్తమి రోజున భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనంగా 5 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్ గా నిల్వ ఉంచుకోవాలన్నారు. పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు, టీటీడీ భద్రత సిబ్బంది సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ముందస్తుగా స్వామివారి వాహనాలను తనిఖీ చేసి అవసరమైన ఫిట్ నెస్ సర్టిఫికెట్ ను తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వాటర్ పైపు లైన్లు, మరుగు దొడ్లు, బ్యారికేడ్లు, తదితర ఏర్పాట్లను ముందస్తుగా తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కరిణి పరిశీలించి చక్రస్నానం సందర్భంగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. చక్రస్నానం అనంతరం భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్యాలరీల్లోనూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్యాలరీల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని, గ్యాలరీలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని ఆరోగ్యం విభాగం అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనం ముందు వాహన ప్రాముఖ్యతను తెలియజేసేలా వ్యాఖ్యాతలను నియమించాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారులను ఆదేశించారు. సూర్యప్రభ వాహనం ముందు టీటీడీ బాల మందిరం విద్యార్థులతో ఆదిత్య హృదయం పఠనం చేయాలని కోరారు.

**వాహన సేవల వివరాలు:** తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) సూర్యప్రభ వాహనం. ఉదయం 9 నుంచి 10 గంటల చిన్నశేవాహనం. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం. మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం. - మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం. - సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం. - రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం. ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రదు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు. - ఎన్.ఆర్.ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు,దర్శనాల వికలాంగుల ప్రివిలేజ దర్శనాల రద్దు.తిరుపతిలో జనవరి 24 నుండి 26వ తేది వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు జారీ రద్దు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీఎల్.సుబ్బరాయుడు, తిరుపతి కమిషనర్ మౌర్య, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, టీటీడీ, జిల్లా, పోలీసు అధికారులు పాల్గొన్నారు .



## మాపై అధిక పన్ను విధించండి

ప్రపంచంలోని 400 సూపర్ రిచ్ (అత్యంత సంపన్నులు) వ్యాపారవేత్తలు ఒక ఆసక్తికరమైన ప్రతిపాదన చేశారు. తమపై అధిక పన్నులు విధించాలని వారు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ వ్యాపారవేత్తలు హాజరవుతారు. ఈ నేపథ్యంలో, అక్కడకి వచ్చిన 400 మంది సంపన్నులు తమపై భారీగా పన్ను విధించాలంటూ పిలుపునివ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సూపర్ రిచ్ బృందం 'టైమ్ టు విన్' పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేసింది. మార్కు రుఫలో, బ్రియాన్ ఎనో, అబిగైల్ డిస్నీ వంటి సూపర్ రిచ్ ఈ మేరకు డిమాండ్ చేస్తూ బహిరంగ లేఖ రాశారు.

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై ఆందోళన





## పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదు

## రాయలసీమకు నీరు మాటల్లోనే.. పాలకుల మోసాన్ని బట్టబయలు చేస్తున్న క్షేత్రస్థాయి వాస్తవాలు.

## రాయలసీమ ప్రజల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

## రైతు కూలీ సంఘం రాష్ట్ర అద్యక్ష్యురాలు ఝాన్సీ

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 21 ( నంది పత్రిక )** రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్, సమితి బృందంతో కలిసి మంగళవారం నాడు వెలుగోడు రిజర్వాయర్, మద్రాసు కాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, ఎస్సార్బీసీ కాలువల పరిస్థితిని క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి శ్రీమతి ఝాన్సీ గారికి ఆయా ప్రాజెక్టులు, కాలువల గురించి క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి సంపూర్ణంగా వివరించారు.

**ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సీ మాట్లాడుతూ..** పాలకులు చేస్తున్న ప్రకటనలకు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన లేదని, తమ పరిశీలనలో బయటపడిన దుస్థితి తీవ్ర ఆందోళన కలిగించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 40 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, కడప జిల్లాల్లో సుమారు 2.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం.. అలాగే మద్రాసు నగరానికి తాగునీరు సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, నేటికీ ఈ ప్రాజెక్టు పరిస్థితి అత్యంత బాధాకరంగా ఉందన్నారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో వరద ఉండే సుమారు 30 రోజుల వ్యవధిలో వెలుగోడు రిజర్వాయర్ నుండి బ్రహ్మసాగర్‌కు నీటిని తరలించేందుకు అవసరమైన కాలువ సామర్థ్యం లేకపోవడం, అలాగే తెలుగుగంగ ఆయకట్టుకు పంటకాలంలో అవసరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల ప్రస్తుతం 20 వేల ఎకరాలకు కూడా నీరు అందని దుస్థితి నెలకొందని ఆమె తెలిపారు. అదేవిధంగా అంజయ్య గారు చేపట్టిన ఎస్సార్బీసీ కాలువ ద్వారా బనకచర్ల నుండి గోరుకల్లు రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుండి గాలేరునగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ ప్రాంతాలకు నీరు అందించాల్సి ఉండగా, కాలువను 22,000 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసినప్పటికీ, అనేక ప్రాంతాల్లో ఉన్న అడ్డంకుల కారణంగా 8,000 క్యూసెక్కుల నీరు కూడా పూర్తిగా తరలించలేని పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శించారు. ఈ కాలువ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునేందుకు కేవలం 19 చోట్ల కేసీ కెనాల్‌ను ఎస్సార్బీసీ కాలువపై దాటించే ఆక్వడక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, వాటిని పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ ప్రాజెక్టు ద్వారా అందవలసిన ఆయకట్టుకు నీరు అందకపోవడమే కాకుండా, 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కేసీ కెనాల్ రైతాంగం కూడా తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ నుండి 30 రోజుల్లో రాయలసీమకు 120 టీఎంసీల నీటిని తరలించాల్సిన నిర్మాణాలు పూర్తయినప్పటికీ, అక్కడి నుండి రాయలసీమకు నీటిని తరలించేందుకు అవసరమైన తదుపరి పనులను పాలకులు చేపట్టకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దిశగా పనులు చేపట్టకపోగా, బనకచర్ల కాంప్లెక్స్ వద్ద నిర్మించిన రెగ్యులేటర్ల ద్వారా రాయలసీమకు రావలసిన నీటిని అడ్డగించి, కుందూ నది, నిప్పులవాగు వైపుకు మళ్లించడంలో పాలకుల అసలు లక్ష్యం ఏమిటో ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. పాలకులు రాయలసీమ అభివృద్ధి కోసం అన్నీ కార్యక్రమాలు తామే చేస్తున్నామని ప్రకటనల పరంపర ఒకవైపు కొనసాగిస్తున్నప్పటికీ, వాస్తవంగా మాత్రం రాయలసీమను నిర్లక్ష్యం చేస్తూ కాలం గడుపుతున్న తీరును ఆమె తీవ్రంగా ఎండగట్టారు. 20 కోట్ల రూపాయల కేటాయించి శ్రీశైలం రిజర్వాయర్ నుండి 30 రోజులలో నీటిని తీసుకొని గోరకల్లు, ఆవుకు, గండికోట, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్ లను నింపడానికి కీలకమైన ఎస్ ఆర్ బి సి కాలువలోని అడ్డంకులు తొలగించడానికి 20 కోట్ల రైపాయలను తక్షణమే కేటాయించి ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా మాటలు, హామీలతో ప్రజలను మభ్యపెట్టడం మానేసి, అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను సమర్థంగా వినియోగించుకునే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ విధానాలు ఇలాగే నిర్లక్ష్య ధోరణి కొనసాగితే రాయలసీమ ప్రజలు నిర్వహించే ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సీ ప్రకటించారు. ప్రాజెక్టుల సందర్శనలో సమితి కార్యవర్గ సభ్యులు, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు గంగ ఆయకట్టు రైతులు, కరిమెద్దల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కే సి కెనాల్ ఆయకట్టు రైతులు, మహనంది రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఆర్ బి సి కాలువ బాధితులు, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలి

## రీ సర్వే ప్రక్రియ లోటుపాట్లకు తావు లేకుండా నాణ్యత గా చేయాలి

## రెవెన్యూ శాఖకు మంచిపేరు వచ్చేలా రెవెన్యూ అధికారులు పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక.....** 22 ఏ, చుక్కల భూములు, ఇనాం నుండి పట్టా, వెబ్ ల్యాండ్ కరెక్షన్ వంటి రెవెన్యూ సమస్యలను డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై కలెక్టర్ ఆదోని డివిజన్‌కు సంబంధించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరుపై ప్రజల్లో సంతృప్త స్థాయి పెరగాలన్నారు. రెవెన్యూ శాఖకు మంచిపేరు వచ్చేలా రెవెన్యూ అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రెవెన్యూ క్లినిక్స్ , స్పెషల్ క్యాంపులు, డివిజన్ వారీగా రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలకు తక్షణ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందని, వీటి ద్వారా రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆదోని డివిజన్‌లో ఇనాం నుండి పట్టా భూములకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే 22/ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల కారణంగా రైతులు తమ పిల్లల విద్య , వివాహ అవసరాల కోసం భూములు విక్రయించుకునే సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను సుమోటో గా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే వెబ్ ల్యాండ్ కరెక్షన్ లు,చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భూసమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించే ముందు రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలోనే విచారణ చేపట్టాలని సూచించారు. ఇతరులు, అన్ క్లైమ్డ్ భూములు తదితర అంశాలపై ఈ నెల 24 వ తేదీన గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభల వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే ఐవీఆర్ఎస్ (×ం=నా) పబ్లిక్ పర్ సెప్షన్ సూచికలో రెవెన్యూ శాఖ పాజిటివ్ రేటింగ్ సాధించేలా పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలను తిప్పుకోకుండా అధికారులు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ పనితీరుపై ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్ష జరుగుతున్న నేపథ్యంలో, ప్రతి అధికారి మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి మంగళ వారం కలెక్టరేట్ లో సమీక్ష ఉంటుందని, ఇతరులు, అన్ క్లెయిమ్డ్, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, ఎక్స్టెంట్ వేరియేషన్, ల్యాండ్ క్లాసిఫికేషన్, మ్యుటేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా జరగాలని, రైతుల నుండి ఈకేవైసీ తీసుకుని పాస్ బుక్ అందచేయాలని సూచించారు.. డబ్బులు అడిగితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. ఫిబ్రవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వవద్దని అధికారులను ఆదేశించారు. పాస్‌పుస్తకం అందజేసే సమయంలో రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకంలోని క్యూఆర్ కోడ్ ను అందులో ఉన్న తదితర వివరాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. రీసర్వే ప్రక్రియలో భాగంగా రైతుల నుండి రెండు సార్లు




ఈకేవైసీ తీసుకోవాలని ఆదేశించారు. వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు ఫీల్డ్‌కు వెళ్లే ముందు కచ్చితంగా హాజరు నమోదు చేసుకోవాలని, హాజరు వేసిన తర్వాతే క్షేత్రస్థాయికి వెళ్లాలని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు పాటించని పక్షంలో రాబోయే రోజుల్లో హాజరు మేరకు జీతం ఇచ్చే విధంగ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రీసర్వే లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా నాణ్యమైన పని చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వం రెవెన్యూ శాఖ పనితీరును నిరంతరం మానిటరింగ్ చేస్తుందని తెలిపారు. మార్చి నెల 15 నాటికి అన్ని పెండింగ్ పిటిషన్లు పూర్తిగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రైతుకు - రైతుకు మధ్య ఉన్న సమస్యలను ఫీల్డ్ కు వెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఇనాం నుండి పట్టా సమస్యలను ఈరోజు 2,000 పరిష్కరించే విధంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. తహసీల్దారు,సబ్ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ ఇక్కడే అందుబాటులో ఉన్నందున 22 ఏ సమస్యలు, డాటెడ్ , ఇనాం నుండి పట్టా, ఇతరులు వంటి భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్ ఎస్ ఆర్ , అడంగల్ తదితర అన్ని డాక్యుమెంట్లను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డివిజన్ లోని అన్ని మండలాల తహసీల్దార్లు, డిటి లు, సర్వేయర్ లు, కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది, మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేల్‌లో 13 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం

**బద్వేల్ జనవరి 21( నంది పత్రిక):** బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో ఉన్న పాత అంబేద్కర్ విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేయడానికి అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్యలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ, బద్వేల్ ప్రజాసంఘాలు మరియు కమిటీ సభ్యుల సహకారంతో 13 అడుగుల నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ విగ్రహం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్ద్రారాయుడు, డాక్టర్ మునయ్య, మాజీ జడ్పిటిసి సుబ్బరాయుడు, కొండపల్లి సుబ్బారావు, గురుమూర్తి, ముళ్ళపాటి పిచ్చయ్య, ఉపాధ్యాయులు గురయ్యా, యుటిఎఫ్ నాయకులు విజయకుమార్, చంద్రశేఖర్, సిపిఐ నాయకులు వీరశేఖర్, బాలు, ఇమ్మానియేల్, పడిగ వెంకటరమణ, కెవిపిఎస్ జకరయ్య, ఓఎస్‌వి ప్రసాద్, వర్మ తదితరులు పాల్గొన్నారు.



## సామూహికంగా ఎలుకల నిర్మూలన తప్పనిసరి : ఏఓ స్వాతి

### రైతులంతా ఒకేసారి ఎలుకల నివారణ చేపట్టాలి



**వెలుగోడు, జనవరి 21 (నంది పత్రిక):** వెలుగోడు మండలంలో పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ఎలుకల నియంత్రణ రైతులంతా ఒకేసారి సామూహికంగా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఏఓ స్వాతిఆధ్వర్యంలో మంగళవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, రాష్టర్ 2025 26 పథకం కింద మండలానికి 18.8 కేజీల బ్రోమోడియోలిన్ మందును ఎలుకల నివారణ కోసం కేటాయించి, ప్రతి రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఎలుకల నివారణ జరగాలంటే రైతులంతా ఒకేసారి సామూహికంగా చర్యలు చేపట్టాలని సూచించారు. బ్రోమోడియోలిన్ ఔషధం 100 శాతం రాయితీతో అందజేస్తామని, వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర ఖాళీ భూముల్లో కూడా వినియోగించాలని తెలిపారు.ఎలుకల వల్ల వరి పంటలో పిలకల దశలో 40 నుంచి 60 శాతం , పూత దశలో 5 నుంచి 10 శాతం వరకు నష్టం సంభవించే అవకాశం ఉందని ఏవో తెలిపరు. ఎలుకలు చాలా తెలివైన జీవులని, విత్తనాలు, నారు మొక్కలు, ఆకులు, కాండాలు, పూతను నాశనం చేస్తాయని చెప్పారు.ఎలుకల నివారణకు పొగపెట్టే విధానం , సహజ శత్రువులను పెంపొందించడం, విషపు ఎర లేదా రసాయన మందుల వినియోగం ద్వారా నియంత్రించబడుతుంది.96 శాతం నూకలు, 2 శాతం నూనె, 2 శాతం బ్రోమోడియోలిన్ మందును కలిపి విషపు ఎర తయారు చేయాలని సూచించారు.నివారణ విధానం ఇలా.మొదటి రోజు: పొలాలు, పొలం గట్లు, కాలువ గట్లు, రోడ్లు, పోరంబోకులు, బంజరు భూముల్లోని అన్ని బొరియలను కలిగి ఉండాలి.రెండో రోజు: తిరిగి తెరచిన బొరియలను లెక్కించి, ఒక్కో బొరియకు 10 గ్రాముల బ్రోమోడియోలిన్ (0.005%) ఎర ప్యాకెట్ ఉంచాలి.10వ రోజు: తిరిగి తెరిచిన బొరియలను గమనించి మరోసారి విషపు ఎర పెట్టాలి.15 రోజుల తర్వాత: బొరియల సంఖ్య, నష్ట సూచిక ద్వారా ఎలుకల నియంత్రణను పరిశీలించాలని సూచిస్తూ ఈ సందర్భంగా బ్రోమోడియోలిన్ విషపు ఎరను ఎలా తయారు చేయాలి, ఎలా వినియోగించాలి అనే విషయాలను రైతులకు ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది గ్రామాల్లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, నాగమణి , రైతులు ఉన్నారు.

## ఎలుకల నివారణతో అధిక దిగుబడులను సాధించవచ్చు

### - ఏ వో అమ్మిరున్నిసా బేగం



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఎలుకల నివారణతో అధిక దిగుబడులను సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి గ్రామంలో రైతులకు సామూహిక ఎలుక నివారణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏ వో మాట్లాడుతూ సామూహికంగా ఎలుక నివారణ కార్యక్రమంలో భాగంగా మందు తయారీ, ఎర్రలు పెట్టడం, ప్రయోగాత్మకంగా రైతులకి చూపించడం జరిగింది.బ్రోమోడ యాలిన రైతులకి ఉచితంగా పంపిణీ చెసమన్నారు ఎలుకల సామూహిక నివారణ చర్యల వల్ల 10 శాతం పంట నష్టం తగ్గించవచ్చని, పిలక దశలో ఐదు శాతం నష్టం తగ్గించవచ్చని తెలిపారు ఎలుకల బొరియల నందు ఎలకమందును పెట్టి ఎలా నివారించాలో రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసులు,నాగశ్రీ, రైతు సేవ కేంద్ర సిబ్బంది జావీద్ బాషా,రైతులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సేవలకు మరింత బలం అదనపు బెడ్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా. దాసరి సుధ






**బద్వేల్, జనవరి 21 (నంది పత్రిక):** బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంలో అదనపు బెడ్స్ మరియు ఆధునిక మెషినరీని గౌరవ బద్వేల్ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి డా. దాసరి సుధ మేడం గారు ప్రారంభించారు. ఈ మెషినరీని భారత్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ ( బి హెచ్ ఈ ఎల్) సంస్థ తమ సౌజన్యంతో అందించింది.

**ప్రజలకు మరింత చేరువైన వైద్య సేవలు** ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గతంలో బద్వేల్ ప్రాంత ప్రజలు డయాలసిస్ చికిత్స కోసం కడప తదితర దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఆ సమస్యను తమ భర్త ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గుర్తించి, బి హెచ్ ఈ ఎల్ సంస్థ సహకారంతో సుమారు రూ.2 కోట్ల నిధులతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అదనంగా మరికొన్ని బెడ్స్‌తో పాటు కొత్త మెషినరీ అందించడం ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. అంతేకాక బద్వేల్ నియోజకవర్గ ప్రజలు ఈ డయాలసిస్ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని, అందుబాటులో ఉన్న వైద్య సేవల ప్రయోజనాన్ని పొందాలని ఎమ్మెల్యే కోరారు.

## నమ్మకద్రోహం , దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ ...

**కర్నూలు నంది పత్రిక....** కోడుమూరు రోడ్ లో మహేక్ ఎంటర్ప్రైసెస్ సానిటరీ షాప్ కలదు. యజమాని సల్మాన్ బాషా అందులో పని చెయడానికి గుమస్తా గా ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి ని నియమించుకొని నెలకు రూ. 10 వేల జీతం ఇస్తూ కావాల్సిన సదుపాయాలు కల్పించినాడు. సదరు గుమస్తా మీద పూర్తి నమ్మకంతో షాపు నిర్వహణ అంతా అతనికి వదిలేసి ఉండగా, ఇదే అదనుగా భావించిన గుమస్తా ప్రవీణ్ కుమార్, యజమానికి అనుమానం రాకుండా అతనికి తెలియకుండా అతని స్నేహితుడైన పవన్ కళ్యాణ్ అనే ఆటో డ్రైవర్ తో మాట్లాడుకొని గత 5 నెలలుగా ఇద్దరూ కలిసి యజమాని లేని సమయం లో సదరు షాపు లోని సానిటరీ వస్తువులు అనగా, వాష్ బేసిన్ లు, హ్యాండ్ వాష్ బేసిన్స్, కిచెన్ ఐటమ్స్ ఇలా రక రకాల ఐటమ్స్ ను వీరు ఇద్దరు కలిసి దొంగలించి వారి యజమానే పంపించినట్టుగా బయటి వారిని నమ్మిస్తూ సుమారు రూ. 7 లక్షల విలువ చేసే వస్తువులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. యజమాని సల్మాన్ ఇచ్చిన ఫిర్యాదు పై నమ్మకద్రోహం, దొంగతనం కింద కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు లో వీరు ఇరువురు సదరు నేరానికి పాల్పడినారు అని ధ్రువీకరించుకొని, వారిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని విచారించారు. వారు దొంగతంగా అమ్ముకున్న వస్తువులను అన్నిటిని రికవరీ చేసుకొని సదరు యజమానికి అప్పగించి సదరు నేరానికి పాల్పడిన ఇద్దరిని రిమాండ్ కి పంపడం జరుగుతుంది...ఈ కార్యక్రమం లో నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహా తో పాటు ఎస్సైలు చంద్రశేఖర్, శరత్ కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# గుర్తించకపోతే ముప్పే

## పెరుగుతున్న థైరాయిడ్ సమస్యలు

### డా. శ్రావణి తాన్న

**కర్నూలు నంది పత్రిక......** థైరాయిడ్ ఒక దీర్ఘ కాలిక సమస్య. భారత దేశంలో ప్రతి పది మందిలో ఒకరి కన్నా ఎక్కువ మంది థైరాయిడ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య మగవారిలో కన్నా, ఆడవారిలో దాదాపు రెట్టింపు కనిపిస్తుంది. గొంతు ముందు భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి నుంచి ఉత్పత్తి అయ్యే హార్మోన్ ప్రభావం శరీరంలోని దాదాపు ప్రతి అవయవం మీదా ఉంటుంది. ఈ హార్మోన్ ఉత్పత్తి తగ్గితే హైపో థైరాయిడ్ అని, అధికంగా అయితే హైపర్ థైరాయిడ్ అని అంటారు. హైపో థైరాయిడ్ సమస్య హైపర్ థైరాయిడ్ కన్నా అయిదు రెట్లు అధికంగా ఉంది.

**పిల్లల్లో తెలివితేటలపై ప్రభావం** గర్భిణుల్లో ఈ సమస్యను ముందుగా గుర్తించకపోతే, పుట్టే పిల్లల్లో మేధాపరమైన లోపాలు ఉండవచ్చు. చిన్న తనంలోనే ఈ సమస్య గుర్తించడం మంచిది. లేదంటే, పిల్లల ఎదుగుదల శారీరకంగానే కాదు, మానసికంగానూ మందగించే ప్రమాదం ఉంది. కాబట్టి థైరాయిడ్ సమస్యను ఆలస్యం చేయకుండా గుర్తించి, దానికి సరైన చికిత్స పొందడం చాలా ముఖ్యం. థైరాయిడ్ రక్త పరీక్ష రిపోర్ట్ ఎన్నో విషయాల మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, గత నెలలో కొన్ని రోజులు మందులు వేసుకోకపోయినా, ఈ మధ్య కాలంలో ఏమైనా ఇన్ఫెక్షన్ లేక జ్వరం వచ్చినా, ల్యాబ్ నమ్మకమయినది కాకపోయినా, ఆ రిపోర్ట్‌తో ఎలాంటి నిర్ధారణకు రాలేము.

**లక్షణాలు ఇవీ.** ముందుగా థైరాయిడ్ లక్షణాల గురించి తెలుసుకుందాం. ఆ తరవాత మందులు వాడుతున్నా, థైరాయిడ్ సాధారణానికి రాకపోవడానికి గల కారణాలు తెలుసుకుందాం.

**హైపో థైరాయిడ్ లక్షణాలు** నీరసం, మలబద్ధకం, చర్మం, వెంట్రుకలు పొడిబారడం, ఎక్కువ నిద్ర, బరువు పెరగడం, నెలసరిలో రక్తస్రావం ఎక్కువగా లేక తక్కువగా అవ్వడం, గర్భస్రావం, చలిని తట్టుకోలేక పోవడం, గుండె తక్కువ సార్లు కొట్టుకోవడం, జుట్టు రాలడం, థైరాయిడ్ గ్రంథి వాపు తదితర లక్షణాలు ఉంటాయి.

**హైపర్ థైరాయిడ్ లక్షణాలు** ఆకలి ఎక్కువ అవ్వడం, బరువు తగ్గడం, చెమటలు ఎక్కువ పట్టడం, చిరాకు, స్థిమితం లేకపోవడం, నిద్ర లేమి, నీరసం, ఎక్కువసార్లు విరేచనం అవ్వడం, నెలసరిలో రక్తస్రావం తక్కువగా అవ్వడం, వేడిని తట్టుకోలేక పోవడం, గొంతు ముందు వాపు, గుండె దడ అనిపించడం, కళ్ళు పెద్దవిగా అవ్వడం, చేతులు వణకడం వంటివి కనిపిస్తుంటాయి. థైరాయిడ్ రిపోర్టులో కనిపించే ౹3, ౹4 స్థాయిలు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించినవి. అయితే, ౹3, ౹4 తయారీకి ( థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో ౹3, ౹4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి ౹ూ౹ ఎక్కువగా విడుదల అవుతుంది. అందుకే హైపో థైరాయిడ్‌లో, ౹3, ౹4 తక్కువగా, టి ఎస్ హెచ్ ఎక్కువగా ఉంటుంది. హైపర్ థైరాయిడ్‌లో పరిస్థితి దీనికి భిన్నంగా ఉంటుంది. మందులు వాడుతున్నా, హైపో థైరాయిడ్ అదుపులో ఉండకపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు.

**నిర్లక్ష్యం చేయకూడదు.** థైరాయిడ్ గ్రంథిలో వాపు ఉన్నప్పుడు, సంబంధిత రక్త పరీక్ష సాధారణంగా ఉన్నంత మాత్రాన ఎలాంటి సమస్య లేదు అని అనుకోవడానికి లేదు. రక్త పరీక్ష బాగుండి, గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక




వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకూడదు. అది కొన్నిసార్లు థైరాయిడ్ క్యాన్సర్ లక్షణం అయివుండవచ్చు. కాబట్టి, వెంటనే గొంతు స్కాన్ చేయించడం, అవసరమైతే ఆ వాపు నుండి సూది ద్వారా ముక్క తీసి పరీక్ష చేయడం మంచిది. థైరాయిడ్ క్యాన్సర్ చాలా రకాలుగా ఉంటుంది. త్వరగా గుర్తించి చికిత్స అందిస్తే, పూర్తి సాధారణ జీవితం గడిపే అవకాశం ఉండవచ్చు. అదే ఆలస్యం జరిగితే పరిస్థితి చేయి జారే ప్రమాదం ఉంది. సమస్యను సరిగ్గా గుర్తించి, సరైన మందును, సరైన మోతాదులో వాడుతూ, ప్రతి ఆరు నెలలకు ఒక సారి పరీక్ష చేసుకుంటూ, వైద్యుల పర్యవేక్షణలో ఉండడం అనేది థైరాయిడ్ లాంటి దీర్ఘకాలిక జబ్బుల విషయంలో చాలా ముఖ్యం.

## సోవియట్ యూనియన్ వ్యవస్థాపకుడు, కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ వ్లాదిమిర్ లెనిన్.

### 102 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ




**బేతంచెర్ల జనవరి 21 ( నందిపత్రిక).** ఆకలి, పేదరికం, మతం, జాతి, వర్ణ అసమానతలు లేని దోపిడీ రహిత సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసిన కమ్యూనిస్టు యోధుడు సోవియట్ యూనియన్ వ్యవస్థాపకుడు కామ్రేడ్ వ్లాదిమిర్ లెనిన్ 102వ వర్ధంతిని బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించి, లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రష్యాలో ప్రజలను పట్టిపీడిస్తున్న జార్ చక్రవర్తుల నిరంకుశ పాలన అంతమొందించి, ప్రపంచంలోనే తొలి శ్రామిక రాజ్యం సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పి, పెట్టుబడిదారీ వ్యవస్థ అంతానికి, శ్రమజీవుల రాజ్యానికి బాటలు వేసిన సోషలిస్టు విప్లవ యోధుడని, ప్రపంచవ్యాప్తంగా ఒక మనిషిని మరొక మనిషి దోపిడీ చేయలేని సమ సమాజ స్థాపనకు కృషి చేశాడని, సంపదను సృష్టించే కార్మికులకు హక్కులు ఉండాలని, ఆదాయంలో కార్మికులకు సైతం వాటాలు ఉండాలని దిశా నిర్దేశం చేసి,ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం, సోషలిజం వ్యాప్తి చెందడానికి కృషి చేశాడని తెలిపారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో నలిగిపోతున్న కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి. దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సీపీఐ నాయకులు ప్రదీప్, మధు, ఎల్లకృష్ణ, బాలు, ఖదీర్, ఉదయ్, రవి, టైలర్ బాలు, దేవరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తాం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూలు నంది పత్రిక......** విజయవాడగొల్లపూడి లోని బీసీ సంక్షేమ భవన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ ని కలిసి రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి గురించి వినతిపత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి ఈ సమావేశంలో ముఖ్యంగా వచ్చే రాష్ట్ర బడ్జెట్ శాసన సభ సమావేశాల్లో రాష్ట్రంలో ఉన్న విశ్వబ్రాహ్మణులు అన్నదాన సత్రాల్లో అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు, విశ్వబ్రాహ్మణులు పూజారులుగా విధులు నిర్వహిస్తున్న దేవాలయాల్లో పూజారుల జీతభత్యాలు, ధూప దీప, నైవేద్యాలకు నిధులు కేటాయించాల్సిందిగా వృత్తి పనులు నిర్వహిస్తున్న కార్పెంటర్ల కి 500 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ రాష్ట్రంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించాల్సిందిగా,అన్ని గ్రామాల్లో విశ్వబ్రాహ్మణులకు బరియల్ గ్రౌండ్స్ కు ప్రత్యక నిధులు కేటాయించాల్సిందిగా విన్నవించడం జరిగింది. దీనిపై స్పందించిన చైర్మన్ విషయాన్ని వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టి కి తీసుకువెళ్లి వచ్చే బడ్జెట్ సమావేశాల్లో మన కార్పొరేషన్ కి ప్రత్యేక నిధులు కేటాయింపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు,సత్యనారాయణ ,నెల్లూరు అధ్యక్షులు సుబ్రమణ్యం ,విజయవాడ పశ్చిమ నియోజక వర్గ యువ నాయకులు నాగబాబు ,రాష్ట్ర ముఖ్య నాయకులు,నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు..



## నేషనల్ పీపుల్స్ పార్లమెంట్ జయప్రదం చేయాలని నగరంలోని సి ఆర్ ఆర్ మున్సిపల్ హై స్కూల్ నందు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు



**కర్నూలు నంది పత్రిక.......** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశంలోని ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి, విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ వ్యాపారీకరణ వైపు నెట్టుతోందని ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. రామశేషయ్య తీవ్రంగా విమర్శించారు. ప్రజలతో చర్చించకుండా, పార్లమెంటు ఆమోదం లేకుండా ఈ విధానాన్ని అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దీని వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానానికి ప్రత్యామ్నాయంగా పీపుల్స్ ఎడ్యుకేషన్ పాలసీ 2026 ముసాయిదాను రూపొందించామని, దీనిని జనవరి 24, 2026న బెంగళూరులో జరిగే నేషనల్ పీపుల్స్ పార్లమెంట్‌లో దేశవ్యాప్తంగా ప్రతినిధులతో ప్రజాస్వామ్యబద్ధంగా ఆమోదించనున్నట్లు తెలిపారు. గొప్ప వ్యక్తులు కోరుకున్న శాస్త్రీయ, లౌకిక, ప్రజాతంత్ర విద్యా విధానం కొరకై ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి. వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్య ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలి, విద్యకు తగిన నిధులు కేటాయించాలి, ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ, నేషనల్ పీపుల్స్ పార్లమెంట్‌కు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి. హరీష్ కుమార్ రెడ్డి, సురేష్, మల్లేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ ఆర్టీసీ డిపోలో వినియోగదారుల ఫిర్యాదులపై తనిఖీ

### దుకాణదారుల అధిక ధరల వసూలుపై చర్యలకు డీఎం హామీ



**బద్వేల్ జనవరి 21 (నంది పత్రిక):** ఏపీఎస్ఆర్టీసీ వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ ఆర్టీసీ డిపోను ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కుడారి తిరిపాలు పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని దుకాణాల్లో నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఫిర్యాదు చేయడంతో ఆయన వెంటనే స్పందించారు. ముందుగా డిపో మేనేజర్‌ను కలిసి రవాణాకు సిద్ధంగా ఉన్న వాహనాల వివరాలు, సేవల పనితీరును అడిగి తెలుసుకున్నారు. డిపోలో ప్రయాణికులకు అందుబాటులో ఉంటూ వాహనాలు సక్రమంగా నడుస్తున్నాయని, సేవలు బాగున్నాయని రాష్ట్ర అధ్యక్షుడు ప్రశంసించారు. తదనంతరం ఆర్టీసీ బస్టాండ్‌లోని కొన్ని దుకాణాలను స్వయంగా పరిశీలించి, కొన్ని వస్తువులను తానే కొనుగోలు చేశారు. ప్రతి వస్తువుపై నిర్ణీత ధర కంటే రూ.5 నుంచి రూ.10 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఫోన్‌పే ద్వారా చెల్లింపు చేసి ఆధారాలతో సహా డిపో మేనేజర్‌కు తెలియజేశారు. దీనిపై డిపో మేనేజర్ వెంటనే స్పందించి, దుకాణదారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని, తీసుకున్న చర్యల వివరాలను తిరిగి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. డిపో మేనేజర్ స్పందన అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కుడారి తిరిపాలు పేర్కొన్నారు.

## విజయ డైరీ భూమా కుటుంబం ఆస్తి కాదు

### -విజయ డైరీ పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడండి

### -అధికారం కోసం శాంతి భద్రతలను ఉల్లంఘించడం సరైంది కాదు. సిపిఐ.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలో వేల కోట్ల రూపాయల టర్న్ అవర్ తూ అభివృద్ధి బాటలో నడుస్తున్న విజయ డైరీ మిల్క్ లో అధికారం కోసం రాజకీయ పెత్తనాలు ఆపాలని భూమా జగత్ విఖ్యాత రెడ్డి వంశపారంపర పదవుల మాదిరిగా శాంతిభద్రతలను ఉల్లంఘించి చేస్తున్న ప్రయత్నాలను జిల్లా పోలీస్ అధికారులు. జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు చేపట్టి పాల డైరీలో చైర్మన్. డైరెక్టర్ పదవులకు జరుగుతున్న ఎన్నికలను సజావుగా జరిగేలా చూడాలని సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో విజయ డైరీ లో ప్రారంభం నుంచి ఏఐటియుసి ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు డైరీ అభివృద్ధి కోసం పనిచేశారని కాల క్రమానా పనిచేస్తున్న కార్మికులు పదవి విరమణ చేసిన తర్వాత భూమా నారాయణరెడ్డి చైర్మన్ గా ఉన్న హయాంలో కార్మికులపై అనేక రకాలగా ఒత్తిడి తెచ్చి కార్మికులను భయం ప్రాంతం గురి చేసే సందర్భాల్లో కూడా ఎన్నో ఉన్నాయని నాడు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేపట్టడము జరిగిందని అన్నారు. విజయ పాల డైరీ లో గత మూడు నెలలుగా జరుగుతున్న పరిణామాలపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని అధికార పీఠం కోసం శాంతి భద్రతలను కూడా లెక్కచేయకుండా భూమా విఖ్యాత్ రెడ్డి డైరెక్టర్ ఉన్న చక్రవర్తి పల్లెలలో అవినీతికి పాల్పడినాడని తన మేనమామ అయిన నాగిరెడ్డి ఆధారాలు చూపుతున్న అదేమీ పట్టించుకోకుండా పదవుల కోసం పాకులాడము తగదని విజయ పాల డైరీ చైర్మన్ డైరెక్టర్ పదవుల భర్తీ కోసం జరుగుతున్న ఎన్నికలలో జిల్లా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఎన్నికలలో సజావుగా జరిగేటట్టు చూసి శాంతి భద్రతలను కాపాడాలని వీలైతే రాజకీయ నాయకులు పాల డైరీ పాడి రైతులు అభివృద్ధి కోసం కృషి చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

## నారాయణపురంలో ఫారెస్ట్ స్పెషల్ టీం దాడులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 21 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో ఆత్మకూరు ఫారెస్ట్ స్పెషల్ టీం సెక్షన్ ఆఫీసర్ మహబూబ్ బాషా సిబ్బంది దాడులు నిర్వహించారు. అటవీ ప్రాంతం నుండి అక్రమంగా వెదురుబొంగులను సైకిళ్లపై తరలిస్తుండగా స్పెషల్ టీం వెదురు సైకిళ్ల ను పట్టుకున్నారు. పట్టుబడిన సైకిల్లను సీజ్ చేసి గాజులపల్లె డిపోకు తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు. వారం రోజుల క్రితం అటవీ అధికారులు నారాయణపురం ప్రాంతంలో పట్టుకున్న 9 వెదురు సైకిళ్ల ను కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా తీసుకుపోయిన తరుణంలో ఆత్మకూరు ఫారెస్ట్ స్పెషల్ టీం నారాయణపురంలో వెదురు సైకిళ్ల ను పట్టుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఎదురు ఎదురుగా రెండు మోటర్ సైకిల్ ఢీకొని ఒకరు మృతి.

**ములుగు జిల్లా బ్యూరో జనవరి 21 ( నంది పత్రిక )** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం శివారు మరికాల రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొడంతో ఈ ప్రమాదంలో మరికాల గ్రామానికి చెందిన పానుగంటి వెంకటేశ్వర్లు 52..సం. తీవ్రంగాయపడ్డారు. ఆయనను వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో ములుగు ప్రభుత్వ వైద్యకు తరలించగా అక్కడ రాత్రి వెంకటేశ్వర్లు మృతి చెందాడు. వెంకటాపురం ఎస్సై కే. తిరుపతిరావు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని మరికాల గ్రామానికి చెందిన కందాల చందు అనే యువకుడు మోటార్ సైకిల్ పై సరుకులు కొనుగోలు నిమిత్తం పానుగంటి వెంకటేశ్వర్లు బండిపై వెనక కూర్చున్నాడు. వెంకటాపురం లో సరుకులు కొనుక్కొని, తిరిగి వెళుతుండగా, రంగరాజ పురం విద్యుత్ సబ్స్టేషన్ సమీపంలో, ఎదురుగా వేగంగా వస్తున్న మోటార్ సైకిల్ బలంగా ఢీ కొనడంతో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వెంకటేశ్వర్లు చికిత్స పొందుతూ మృతి చెందారు. బైక్ నడుపుతున్న బైక్కందాల చందు కూడా గాయపడ్డాడు. వేగంగా నిర్లక్ష్యంగా బైక్ డ్రైవ్ చేస్తూ ప్రమాదానికి కారకుడైన కరటం కమల్ రామ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. అందరితో కలిసి మెలిసి ఉండే రైతు కుటుంబానికి చెందిన పానుగంటి వెంకటేశ్వర్లు మృతి చెందటంతో మరి కాల గ్రామం లో విషాదఛాయలు అలు ముకున్నాయి. ఈ మేరకు వెంకటాపురం ఎస్. ఐ. కే. తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.



## లోకేష్ జన్మదిన వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



**పోరుమామిళ్ల, జనవరి 21, (నంది పత్రిక ):** 23వ తారీఖున జరుగు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల నిర్వహణకు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వున్నా స్థలంలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. మైదానం శుభ్రం చేసి భారీ టెంట్లు వేస్తున్నారు. పట్టణం పసుపు రంగు పులుముకునేందుకు సిద్ధమవుతోంది. టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్ ఫోర్ట్ డైరెక్టర్ రంతు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ల సింగిల్ విండో ఛైర్మెన్ కల్లూరు కృష్ణారెడ్డి, కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి, ఇమామ్ హుస్సేన్, రామ సుబ్బారావు, ఎంపిటిసి కలవకూరి రమణ, మురుకూటి విజయకుమార్ తదితరులు ఈ ఉదయం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ వేడుకలకు నియోజవర్గంలోని పలు ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది పాల్గొనే అవకాశం ఉందని, వచ్చిన అందరికీ మాంసాహార వంటకాలు వండి వడ్డించే ఏరాట్లు చేస్తున్నామని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు. మాజీ ఎంఎల్ఏ విజయమ్మ, బద్వేల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు వేడుకల సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. నియోజక వర్గంలోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు తమ్ముళ్లు కోరారు.

## రైతులు ఏపీ పశు బీమా పథకం సద్వినియోగం చేసుకోండి



**కల్లూరు నంది పత్రిక......** పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నెరవాడ టిడిపి ఇన్చార్జి జాఫర్ ఆధ్వర్యంలో పశు వులకు, మేకలకు, గొర్రెలకు ఇంజక్షన్స్ వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పసుల డాక్టర్ అమృత, కాంపౌండర్లు, ఎక్స్ఛేంజ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు భాస్కర్ నాయుడు ఖడ్గపాని నాయుడు, రైతులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసెంజర్, ఎక్స్ప్రెస్ రైళ్లను తక్షణమే పునరుద్ధరించాలని, నూతన రైళ్లను నడపాలి

**నూనెపల్లె వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**

**మూల సాగరం వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**

**నంద్యాల నుండి రేణిగుంట కర్నూల్ వెళ్లే డెమో రైళ్లలో టాయిలెట్. బాత్రూం. సౌకర్యం కల్పించాలి**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . (నంది పత్రిక ):** నిరంతరం కరువు కాటకాలతో బాధపడుతూ అత్యంత వెనుకబడిన రాయలసీమజిల్లాల్లో పూర్వ ఆంధ్రప్ర దేశ్ రాజధాని అయిన కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడకు కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దుచేసి 5 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పునరుద్ధరించక పోవడంతో ప్రతిరోజు విధులు నిర్వహించే ఉద్యోగులు, ఉపాధి పొందే చిరు వ్యాపారులు, చదువుకునే విద్యార్థులు, చిరుద్యోగాలు చేసుకుంటున్న యువకులు, రైతులు వ్యవసాయ వలస కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రోడ్డు సౌకర్యం సరిగా లేనందున ప్రజల సౌకర్యార్థం రైళ్లను తక్షణ మే పునరుద్ధరించాలని. నూనెపల్లె వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని. మూల సాగరం వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నంద్యాల నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరే రేణిగుంట కర్నూలు డెమో రైళ్లలో బాత్రూం టాయిలెట్ సౌకర్యం కల్పించాలని.మరియు నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రం నంద్యాల జంక్షన్ నుండి పలు జిల్లాల కేంద్రా ల మీదుగానూతన రైళ్లను నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు తక్షణమే చర్యలుతీసుకోవాలని తదితర డిమాండ్లతో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీ వాత్సవ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న పాల్గొన్నారు.అనంతరం పై నాయకులు మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేజర్ సంజయ్ శ్రీ వాత్సవ ఈ క్రింది డిమాండ్లను పరిశీలించి అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.కరోనా తర్వాత రద్దు చేసిన బెంగళూరు కంటోన్మెంట్- విజయవాడ, విజయవాడ -బెంగళూరు 56564/ 56 563 ప్యాసింజర్ ను పునరుద్ధరించి పాత సమయానికి నడపాలి మరియు కరోనా తర్వాత ప్రస్తుతం ఎక్స్ప్రెస్ గా నడుస్తున్న హుబ్లీ -విజయవాడ, విజయవాడ -హుబ్లీ 17329 /17330 ను ప్యాసింజర్ గా మార్చి పాత స మయానికి నడపాలి.ఉదయం05-00గంటలకు బయలుదేరే గుంటకల్- ఉదయం 08-05 గంటలకు కర్నూలు-గుంతకల్-బళ్ళారి డెమో రైలు ను పునరుద్ధరించి పాత సమయానికి నడపాలి.నంద్యాల నుండి డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూలు 77 216 ను మార్చిడోన్ గుత్తిమీదుగా అనంతపురంవరకు పొడగించాలి.డోన్- పెండేకల్లు ఆర్ఎస్ మీదుగా గుత్తి 77 205, గుత్తి -డోన్ 77206 డెమోను రామలింగాయపల్లి స్టేషన్లో హాల్ట్ ఏర్పాటు చేయాలి.పూర్వ రాజధాని కర్నూల్-మచిలీపట్నం 07068/07067 ను రాయచూర్- కర్నూల్- కాకినాడ ఎక్స్ప్రెస్ రైలును తక్షణమే పునరుద్దరించాలి.ప్రస్తుతం నడుస్తున్న మహబూబ్ నగర్ విశాఖపట్నం, మహబూబ్నగర్ 12862 /12861 డోన్ జంక్షన్ కు పొడగించి నడపాలి. లేదా కర్నూలు నుండి డోన్ నంద్యాల మీదుగా విశాఖపట్నం కు ప్రతిరోజు నడపాలి.విశాఖపట్నం -తిరుపతి -కడప 18522/18521ను నూతన జిల్లా కేంద్రం రైల్వే జంక్షన్ అయిన నంద్యాల వరకు పొడిగించాలి.హుబ్లీ నర్సాపూర్ ఎక్స్ప్రెస్ 17226/ 17225తో సహా అన్ని ఎక్స్ప్రెస్ రైళ్లను పారిశ్రామిక పట్టణం బేతంచర్లలో హాల్ట్ ఏర్పాటు చేయాలి.కర్నూలునుండి డోన్ గుంతకల్ మీదుగాముంబైకి నేరుగా ఎక్స్ప్రెస్ రైలు ను నడిపి ఈ ప్రాంతప్రజలకు సౌకర్యం కల్పించాలి.డోన్ రైల్వే జంక్షన్ లో రైళ్ల రద్దీ పెరిగినందున అన్ని ప్లాట్ఫారంలను కలుపుతూవృద్ధులు, దివ్యాంగుల ప్రయాణ సౌకర్యం కొరకు లిఫ్టును, రోప్ వే ను ఏర్పాటు చేయాలి.ఉదయం 06-30గంటలకు డోన్ నుండి గుంటూరు వెళ్ళే ప్యాసింజర్ రైలును ప్రస్తుతం 5 నెంబర్ ప్లాట్ఫారం లో బయలుదేరడం వల్ల ఆ సమయంలో గూడ్స్ రైలు ఆగడం వల్ల ప్రయాణికులు ప్లాట్ఫారం పైకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున 1వ నెంబర్ ప్లాట్ఫారం నుండి బయలుదేరే విధంగా మార్చాలి.నంద్యాల -ఎర్రగుంట్ల- రేణిగుంట డెమో ట్రైన్ 77 211/77 212 ప్రారంభం చేరుకునే సమయాన్ని మార్పు చేయాలి.అన్ని డెమో ట్రైన్లలో టాయిలెట్ సౌకర్యం కల్పించాలి లేనట్లయితే టాయిలెట్స్ సౌకర్యంకలిగిన భోగిలను ఏర్పాటు చేయాలి.పాణ్యం స్టేషన్ సమీపంలో పాణ్యం బనగానపల్లి హైవేలో గేట్లు మార్చి ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి.గుంటూరు- కాచిగూడ 17251 / 17252 పాణ్యం లో హాల్ట్ ని ఏర్పాటు చేయాలి. పాణ్యం రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ ను ఏర్పాటు చేయాలి.బుగ్గాని పల్లి-



సిమెంట్ నగర్ లో గుంటూరు- ఔరంగాబాద్, ఔరంగాబాద్-గుంటూరు 17254ను 17253 ను హాల్ట్ ఏర్పాటు చేయాలి.గుంటూరు నంద్యాల తిరుపతి ఎక్స్ప్రెస్ 17261/17262 ను చిత్తూర్ వరకు పొడిగించాలి.కొండవీడు ఎక్స్ప్రెస్ యశ్వంతపూర్- మచిలీపట్నం 17211/ 17212 ను ప్రతిరోజు నడపాలి.విశాఖపట్నం నుండి గుంటూరు వరకు నడిచే సింహాద్రి ఎక్స్ ప్రెస్ ను గుంతకల్ వరకు పొడిగించాలి.హుబ్లీ నుండి ఉదయం ఆరు గంటల నుండి గుంతకల్, డోన్, నంద్యాల మీదుగా విజయవాడకు, తిరిగి విజయవాడ నుండి హుబ్లీ వరకు ఇంటర్సిటి ఎక్స్ప్రెస్ ను నడపాలి. బెంగుళూరు నుండిఉదయం 5గంటలకు గుంతకల్, డోన్, నంద్యాల మీదుగా విజయబాడ వరకు ఇంటర్ సిటీ ఎక్స్ప్రెస్ను నడిపాలి.కాచిగూడ నుండి 15.30 గంటల నుండి దర్మవరం కు, తిరిగి దర్మవరం నుండి ఉదయం 5 గంటలకు కాచిగూడ ఎక్స్ ప్రెస్ రైలును నడపాలి.కర్నూలు నుండి ఉదయం 5 గంటల నుండి తిరుపతి వరకు, తిరిగి తిరుపతి నుండి 12.30 గంటలకు కర్నూలుకు ఎక్స్ప్రెస్ రైళును నడపాలి.కర్నూలు నుండి ఉదయం 5గంటలకు అనంతపురం వరకు, తిరిగి అనంతపురం నుండి ఉదయం 10గంటల నుండి కర్నూలు కు 13.00 గంటలకు, కర్నూలు నుండి 14.00 గంటల నుండి అనంతపురం వరకు డెమో రైలును నడపాలి.నంద్యాల పట్టణంలోని నూనెపల్లె వద్ద రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.నంద్యాల పట్టణంలోని మూల సాగరం వద్ద ఉన్న రైల్వే గేట్ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు త్వరగా పనులు చేపట్టాలి.నంద్యాల రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు తగిన వసతులు కల్పించాలి.అన్ని రైళ్లలో జనరల్ బోగీలను ఏర్పాటు చేయాలి . ఎక్కువ శాతం రిజర్వేషన్ అవ్వడం వలన సామాన్య ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు ప్రయాణం నరకయాతన అనుభవిస్తున్నారు సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది లేకుండా కనీసం ఐదు జనరల్ బోగీలను పెంచాలి.

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజీలో స్వయం ప్రతిపత్తి పై అవగాహనా కార్యక్రమం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . (నంది పత్రిక ):** శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ స్వయం ప్రతిపత్తి నంద్యాలలోని సిఎస్ఇ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో కెరీర్ రియాడినేస్ త్రౌగ్ స్కిల్స్ అండ్ అయి అనే అంశంపై ఒకరోజు అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమం జనవరి 21, 2026న సెమినార్ హాల్ వేదికగా జరుగనుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ నిర్మాణానికి అవసరమైన ముఖ్యమైన నైపుణ్యాలు, పరిశ్రమలో అయి వినియోగం, ఉద్యోగావకాశాల కోసం అవసరమైన సిద్ధత వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా రుపమ్ ఝా పాల్గొని స్కిల్స్ అయి ద్వారా కెరీర్ సిద్ధత" పై ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్తగా విజయ కుమార్ వ్యవహరించనున్నారు.విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కెరీర్కు దోహదపడే విలువైన అంశాలను తెలుసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు పోటీచేసే అవకాశం కల్పించాలి.



**బేతంచెర్ల జనవరి 21( నందిపత్రిక ).** స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు పోటీచేసే అవకాశం కల్పించాలని అలాగే బేతంచెర్ల మండలంలోని గ్రామీణ ప్రాంతాలలోని దివ్యాంగులకు ప్రతి ఒక్కరికి ఎఎవై అంత్యోదయ కార్డు మంజూరు, అనగా సర్వే చేసి న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా దివ్యాంగ జెఎసి అధ్యక్షులు అందనం దేవరాజు, స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటీ కార్యదర్శి రాముడులు బేతంచెర్ల మండల తహసీల్దార్ ను మరియు ఎంపీడీఓను కోరుతూ వినతిపత్రం ద్వారా వారికి తెలిపారు.అలాగే దివ్యాంగుల హక్కుల చట్టం 2016 చట్టంను అమలు చేయాలన్నారు.అర్హులైన దివ్యాంగులకు మోటారైజ్డ్ స్కూటర్ ఇవ్వాలని,బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి దివ్యాంగునికి 2 సెంట్ల ఇంటి స్థలం తోపాటు ప్రభుత్వ గృహ నిర్మాణ ఇల్లు నిర్మించి ఇవ్వాలని,దివ్యాంగులకు 5% శాతం రిజర్వేషన్ ప్రకారం రాజకీయ పదవులు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని,దివ్యాంగులకు 5 లక్షల రూపాయలు వివాహ ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వాలని తహసీల్దార్, ఎంపీడీఓ లకు విన్నపములతో కోరారు.



# జిల్లా అభివృద్ధిలో అందరు భాగ్యస్వామ్యం కావాలి

**అధికారులు సమన్వయంతో పని చేయండి**

**విధులకు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**

**రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు వద్దు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి**

**ఆదోని ప్రతినిధి, జనవరి 21 (నంది న్యూస్ ):** కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ప్రతి అధికారి కూడా జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి మాట్లాడుతూ అధికారులంతా కూడా సమన్వయం తో, విధులకు నిర్లక్ష్యం వహించకుండా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో 22ఏ, చుక్కల భూములు, ఇనాం నుంచి పట్టా, వెబ్ల్యాండ్ కరెక్షన్ వంటి రెవెన్యూ సమస్యలను డ్రైవ్ మోడ్లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదోని డివిజన్కు చెందిన రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

ప్రజల్లో రెవెన్యూ శాఖపై సంతృప్తి పెరగాలంటే అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఇందుకోసం రెవెన్యూ క్లినిక్స్, ప్రత్యేక క్యాంపులు, డివిజన్ వారీ సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు. ఆదోని డివిజన్లో ఇనాం నుంచి పట్టా సమస్యలు అధికంగా ఉన్నాయని, వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని సుమోటోగా పరిష్కరించాలని ఆదేశించారు. వెబ్ల్యాండ్ కరెక్షన్లు, చుక్కల భూముల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయి తనిఖీలకు ముందు రైతులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో విచారణ జరపాలని తెలిపారు. ఈ నెల 24న ఇతరులు, అన్క్లెయిమ్డ్ భూములపై గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.ఐవీఆర్ఎస్ పబ్లిక్ పర్సెప్షన్ సూచికలో రెవెన్యూ శాఖ పాజిటివ్ రేటింగ్ సాధించాలన్నారు. పట్టాదారు




పాస్పుస్తకాల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, డబ్బులు అడిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వేలో నాణ్యత లోపాలకు తావులేకుండా పని చేయాలని, మార్చి 15లోపు అన్ని పెండింగ్ పిటిషన్లు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్కుమార్తో పాటు తహసీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టు పనులపై దృష్టి సారించాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప, చీఫ్ బ్యూరో జనవరి 21 : నంది పత్రిక** ఏపీఎస్పీడిసిఎల్, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన అన్నిరకాల పెండింగ్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతిలోని ఏపీఎస్పీడిసిఎల్ సిఎండి ఛాంబర్ లో.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పవర్ డిపార్ట్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్.. ఎపిఎస్పిడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తో కలిసి.. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి విద్యుత్, సోలార్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిపై ఏపీఎస్పీడిసిఎల్ సర్కిల్ పరిధిలోని ప్రాంతీయ జిల్లాల కలెక్టర్లు, సంబందిత ఎస్ఈ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కడప జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యి.. జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు.సీఎస్ విసి ముగిసిన ఆనంతరం.. జిల్లా కలెక్టర్ డం శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ..ా్రవీ-ఖఖూఖవీ కాంపోనెంట్-జ: ఖీూా పురోగతి,ా్రవీ-సూర్య ఘర్ ఖూూ మోడల్ పురోగతి, ప్రధానమంత్రి-సూర్య ఘర్ వినియోగదారుల క్యాపెక్స్ మోడల్స్ పురోగతి, =ఖూూ పనుల పురోగతి - నష్ట తగ్గింపు మరియు ఈ-డ్రైవ్ పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు, సూచనల మేరకు.. 2026 డిసెంబర్ నాటికి పిఎం కుసుమ్ పథకం ద్వారా అభివృద్ధి చేస్తున్న వ్యవసాయ పంప్ సెట్ల ఇష్టలేషన్ పూర్తి కావాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ (ఎఫ్.ఎల్.ఎస్.) కు సంబంధించి రానున్న ఆరు నెలల్లో భూసేకరణ ప్రక్రియ, ఫీడర్ల ఏర్పాటు తదితర పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పిఎంఎస్ జీఎంబీవై యూఎల్ ఏ మోడల్ నిర్మాణ ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని ఆరు ప్రాంతాలలో సుమారు రూ. 2,622 కోట్ల పెట్టుబడితో.. 437 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యంతో వివిధ డెవలపర్స్ ద్వారా చేపడుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఏవైనా భూసేకరణ పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ జిల్లా ఎస్.ఈ. రమణ, నెడ్ క్యాప్ జిల్లా కో ఆర్డినేటర్ ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు...

**ఈతకోట బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.2.90కోట్ల నిధులు మంజూరు...**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

**కొత్తపేట చీఫ్ బ్యూరో జనవరి 21 నది పత్రిక**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని, మౌలిక సదుపాయాల కల్పన మీద అధికంగా ప్రభుత్వం దృష్టి సారించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఈతకోట వద్ద గోరింకల డ్రైన్ పై నాలుగు లైన్ల రహదారి తో కూడిన బ్రిడ్జ్



పునర్నిర్మాణానికి రూ. 2.90కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. నిధులు మంజూరు చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాక పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయని, దేవరపల్లి వైపు భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈతకోట నుంచి వయా దేవరపల్లి మీదుగా కొత్తపేట రావడానికి వాహనదారులకు, ప్రజలకు అనువుగా ఉంటుందని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద రాష్ట్ర అభివృద్ధికి కాదు,

## కూటమి నేతల జోబులు నింపేందుకే అని విమర్శించిన...మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 21 ( నంది పత్రిక )** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద రాష్ట్ర అభివృద్ధికి కాదని, అది కూటమి నేతల జోబులు నింపేందుకే అని....మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం ను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సూరజ్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. సమావేశానికి పరిశీలకులుగా ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి , భూమా కిషోర్ రెడ్డి హాజరయ్యారు , వీరితో పాటు నియోజకవర్గ వైసిపి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు...వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేయాలని, అలాగే కూటమి వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువచ్చి కూటమి నేతల అరాచకాలను ఎదుర్కోవాలని , ప్రతి కార్యకర్తకు పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, తాము అన్నివేళలా అండగా ఉంటామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని వైసీపీ నేతలు పిలుపు నిచ్చారు. సమావేశంలో కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో వైసిపి నేతలు....ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ...వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం చేశారని , కానీ ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో నేతలు అరాచక పాలన చేస్తున్నారన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియా పంపిణీలో కూడా రాజకీయాలు అంటగట్టి తీరని అన్యాయం చేస్తున్నారని , రాజకీయాల పేరు చెప్పుకొని రేషన్ డీలర్ , పొదుపు లీడర్ లను , అంగన్వాడీ పోస్టులను అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కూటమి నేతలు ఒకటే గుర్తు పెట్టుకోవాలని భూమి గుండ్రంగా ఉంటుందని , అది రేపు మా వైపు రాకతప్పదని, తాము అధికారం చేతిలోకి వచ్చాక ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. ఆఖరికి మహిళల పై కూడ అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ పేరుతో రాష్ట్రంలో మద్యం ఏరులై పారించి గ్రామాల్లో అశాంతి రాజేసిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కిందన్నారు. దారుణం ఏంటంటే మహిళా ఎస్. ఐ తన విధులు నిర్వహిస్తే ఆమె పైనే దాడులకు పాల్పడ్డం ఏంటని కూటమి పెద్దలను ప్రశ్నించారుడ.. రాష్ట్ర హోమ్ మంత్రి , ముఖ్యమంత్రి ఏమి చేస్తున్నారని మండిపడ్డారు.... రాష్ట్రంలో నీచమైన పనులు చేస్తూ కనీసం బాధ్యత లేకుండా ఉండడం ఏంటని ప్రశ్నించారు.... ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే రానున్న కాలంలో ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు....

నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉండేది కూటమి కాదు బంది పోట్ల రాజ్యం అని ప్రజల నుండి దోచుకుంటున్న వాళ్ళను బంది పోట్లనే అంటామన్నారు. ఈ ప్రభుత్వం లో ఏ పని కావాలన్న కమిషన్ ఇవ్వందె పనులు కావడం లేదన్నారు...న్యాయ శాఖ మంత్రి ఇలాకాలో న్యాయమే లేదని , మట్టి , ఇసుక , మద్యం ఇతర పనుల్లో ప్రజల నుండి అక్రమంగా దోచుకుంటున్నారే తప్ప ప్రజలకు మేలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు మాజీ



మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు దేశం సుధాకర్ రెడ్డి, పి.పి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సాయినాథ్ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ జివి రమణ, మున్సిపల్ చైర్మన్ మభూన్నీ సా, నంద్యాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు బేక్యం రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు ప్రహ్లాద రెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సుబ్బారెడ్డి, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టి వై శివయ్య, నంద్యాల జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతారాజ్,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తమ రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్ యోగా కేంద్రం లో 98 మందికి 12 లక్షల విలువ గల కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేత..





**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 21 ( నంది పత్రిక )** పట్టణంలోని టౌన్ హాల్ ప్రక్కన ఉన్న మున్సిపల్ పార్కు లో ఆయుష్ యోగా కేంద్రంలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో 12 లక్షల విలువగల కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కాకుండా దాదాపు అర్హులైన కర్నూలు,నంద్యాల, ఆదోని,అనంతపురం తాడిపత్రి,ధర్మవరం నుండి కూడా దివ్యాంగుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు దాదాపు 98 మంది అర్హులకు 12 లక్షల విలువగల కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు మాట్లాడుతూ దివ్యంగులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడం చాలా శుభ పరిణామం అని భవిష్యత్తులో ఇంకా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసేందుకు కూడా తమ వంతు సహాయ సహకారాలు ప్రతి ఒక్కరు అందిస్తామని ఈ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ తనకు కాలు ఫ్రాక్చర్ అవడం వల్ల దాదాపు మూడు నెలల పాటు ఎంతో ఇబ్బంది పడ్డారనన్న విషయాన్ని గుర్తు చేశారు మరి అలాంటప్పుడు శాశ్వతంగా దివ్యాంగులైన పరిస్థితి చాలా బాధాకరమైనటువంటి విషయాన్ని గ్రహించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను ఏర్పాటు చేసి వారికి అందించాలని నిర్ణయించుకున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జీ.రాకృష్ణారెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,నెరవాటి సత్యనారాయణ, తెలుగు దేశం పార్టీ నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్,నంద్యాల ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బింగుమల్ల శ్యాంసుందర్ గుప్తా,ఆయుష్ యోగ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ,మాజీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి,జనరల్ సెక్రటరీ రామాంజనేయ ప్రసాద్, కర్నూలు బాలసుబ్రమణ్యం,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా తాతిరెడ్డి తులసి రెడ్డి , గోళ్ళ రాజేష్ , సోమ సుబ్రహ్మణ్యం , పబ్బతి వేణు ఒక్కొక్కరు 30 వేల ప్రకారము గోళ్ళ సుదర్శన్, అనిల్ రెడ్డి పాలూరు రాజా షేగు నాగరాజు షోలే ట్రావెల్స్ గౌస్ వర్మ జ్యువెలర్స్ తదితరులు 15000 10000 6000 3000 ప్రకారం ఆర్థిక సాయం అందజేశారు వీరందరికీ భారత్ వికాస్ పరిషత్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము





## అంగన్వాడీ కేంద్రానికి కంప్యూటర్, వెయిట్ మెషిన్ ను డొనేట్ చేసిన - సమాజ సేవకుడు



**పాములపాడు జనవరి 21(నంది పత్రిక):-** పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం-2 కి సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ కంప్యూటర్, వెయిట్ మెషిన్ ను డొనేట్ చేయడం జరిగింది. ప్రతి రోజూ పిల్లలకు వెయిట్ చూడడానికి మరియు వారికి వెయిట్ చూసిన వెంటనే బరువులో తేడా వస్తే మంచి పౌష్టికాహారం అందించడానికి మాకు తెలుస్తుందని అంగన్వాడీ కేంద్రం వర్కర్స్ స్ బి.రమాదేవి మరియు ఆయా వెంకటేశ్వరమ్మ, గ్రామ పెద్దలు సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా కొనసాగుతాయని సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ తెలిపారు.

## 23న వైయస్సార్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

**బనగానపల్లె జనవరి21 నందిపత్రిక** జనవరి 23శుక్రవారం ఉదయం 9-00 గంటలకు బనగానపల్లె పట్టణం సి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రచార కార్యదర్శి సిద్ధం రామమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ,జిల్లా వైఎస్సార్సీపీ పరిశీలకురాలు కల్పలతా రెడ్డి ,నియోజకవర్గ పరిశీలకులు భూమా కిషోర్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారని సమావేశానికి నియోజకవర్గం లోని నియోజకవర్గ కమిటీ కన్వీనర్లు,సభ్యులు,మండల కమిటీ కన్వీనర్లు,సభ్యులు,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి సభ్యులు,గ్రామ పంచాయతీ పరిశీలకులు,బూత్ కమిటీ కన్వీనర్లు,సభ్యులు,అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు,సభ్యులు,పార్టీ జడ్పీటీసీ లు,ఎంపిటిసి లు,ఎంపీపీ లు,వైస్ ఎంపీపీ లు,కో ఆప్షన్ సభ్యులు,సర్పంచ్ లు,వార్డ్ మెంబర్ లు,సోషల్ మీడియా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావలయునని కోరారు.

## లే అవుట్లను ప్లాట్లను క్రమ బద్ధీకరించుకొనుటకు చివరి తేది జనవరి 23.



**బేతంచెర్ల జనవరి 21( నందిపత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయితి పరిధిలోని అనధికార లే అవుట్లను / ప్లాట్లను క్రమ బద్ధీకరించు కొనుటకు,ఆఖరు తేది 23/1/2026 (శుక్రవారం) తో గడువు పూర్తి కానున్నది. కనుక ఇప్పుడున్న చివరి రెండు రోజుల అవకాశమును అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమ బద్ధీకరించు కొన వలయునని బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ ప్రకటన ద్వారా తెలిపారు.కనుక పట్టణ ప్రజలు బేతంచెర్ల నగర పంచాయితి పరిధిలోగల లేఅవుట్లు / ప్లాట్లను మొదటి విడత రుసుము 10 వేల రూపాయలును, 23/1/2026 లోపల చెల్లించి రెగ్యులరైజేషన్ చేసుకొన వలయునని,లేని యెడల సదరు అనధికార లేఅవుట్లు / ప్లాట్లు రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు రిజిస్టర్ కాబడవు. మరియు మౌలిక సదుపాయాలు డ్రైనేజి, రోడ్లు, నీటి వసతి, లైటింగ్ మొదలగునవి కల్పించ బడవని కమీషనర్ హరిప్రసాద్ తెలియ జేశారు.బేతంచెర్ల నగర పరిధిలోని అనధికార లే అవుట్లను / ప్లాట్లను క్రమ బద్ధీకరించు కొనుటకు ఆఖరు తేది 23/1/2026 (శుక్రవారం) తో గడువు పూర్తి కానున్నది. కనుక ఇప్పుడున్న చివరి రోజుల అవకాశమును అనధికార లే అవుట్లు / ప్లాట్లను క్రమ బద్ధీకరించు కొనవలయునని బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ ప్రకటన ద్వారా తెలిపారు.కనుక పట్టణ ప్రజలు బేతంచెర్ల నగర పంచాయితి పరిధిలోగల లేఅవుట్లు / ప్లాట్లను మొదటి విడత రుసుము 10 వేల రూపాయలును 23/1/2026 లోపల చెల్లించి రెగ్యులరైజేషన్ చేసుకోవలయునని,లేని యెడల సదరు అనాధికార లేఅవుట్లు / ప్లాట్లను రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు రిజిస్టర్ కాబడవు అని మరియు మౌలిక సదుపాయాలు డ్రైనేజి,రోడ్లు, నీటి వసతి, లైటింగ్ మొదలగునవి కల్పించబడవని కమీషనర్ హరిప్రసాద్ తెలియ జేశారు.

## దోబి ఘాట్ స్థలంలో ఇతర నిర్మాణాలు చేపడితే 150 కుటుంబాలు వీధిపాలె...

### రాష్ట్ర ముఖ్యమంత్రి ధోబిఘాట్లను అభివృద్ధి చేయమంటే..

### గోపవరం తాసిల్దార్ రజకులకు అన్యాయం చేయటం సమంజసమా!





**బద్వేల్ జనవరి 21నంది పత్రిక :** బద్వేల్ పట్టణంలోని మెడకలవారిపల్లి గ్రామ పొలంలో శివాలయం సమీపాన 23 సంవత్సరాల క్రితం 15 రజక కుటుంబాల వారికి అప్పటి బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 16 లక్షల వ్యయంతో బోరు మోటారు చిన్నపాటి రూము తొట్లు ఏర్పాటు చేయగా నాటి నుంచి ఈ రజకులు అక్కడే తమ కులవృత్తి చేసుకునే వారిని నేడు ఆ స్థలం పైన కన్నేసిన కొంతమంది రాజకీయ నాయకులు అధికారులు వాటర్ ప్లాంట్ పేరుతో భూమిని గుంజుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని తక్షణమే వారి ఆలోచన విరివించుకోకపోతే ఆందోళన బాట పడతామని చేతి వృద్ధదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు హెచ్చరించారు బుధవారం దోబీగాట్ స్థలాన్ని స్థలాన్ని రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య చేతి వృత్తుదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరశేఖర్ సిపిఐ ఏరియా కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు కోడూరు కేశవ సుంకర శివప్రసాద్ పర్యటించి రజకుల సమస్యలు తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా రజక వృత్తినేనమ్ముకున్న వారి స్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టడంతో అక్కడ బట్టలు ఆరవేయుటకు స్థలం సరిపోదని ఇప్పటికే ఆ స్థలంలో రజకులు బట్టలు ఉతుకోకూడదని ఉద్దేశంతో కరెంటు కట్ చేశారని ఇరువైపులా కొంతమంది ఆక్రమణదారులు ఆ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న పట్టించుకోవడంలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయానా దోబీగాట్ల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే కిందిస్థాయి అధికారులు మరి ముఖ్యంగా గోపవరం తాసిల్దార్ రజక కుటుంబాలపై కక్షగట్టి ఇది అరువైన ప్లేస్ అని మున్సిపల్ అధికారులకు చెప్పడం సరికాదని నిజంగా వాటర్ ప్లాంట్ కట్టి బద్వేల్ అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదని అయితే ఆ పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద కూడా ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కేటాయించిందని మరి అక్కడ ఎందుకు ఈ స్వచ్ఛ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయకూడదని వారు ప్రశ్నించారు ఎంతోమంది మలినాల బట్టలతో జీవిస్తూ ఉంటే వారికి సేవ చేస్తూ దశాబ్దాల తరబడి ప్రజల బాగోగులు చూస్తున్న రజక కుటుంబాల వారికి అన్యాయం చేయడం సరికాదని తక్షణమే ఆ దోబీ ఘాట్ నందు విద్యుత్తు పునర్నిర్మానం చేసి చుట్టూ బౌండరీ వేయాలని వారు కోరారు ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని చేపడితే ఆందోళన బాట పట్టి రజకులకు అండగా అన్ని వృత్తి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన రూపొందిస్తామని వారు తెలిపారుచూస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు మాదాపూర్ వెంకటసుబ్బయ్య కొట్టాలపల్లి సుబ్బరాయుడు పేట వెంకటరమణ శ్రీరాములు బాలకృష్ణ లేపాక శ్రీను పుల్లమ్మ లచ్చమ్మ గురుదేవి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు



## అన్నా కాంటీన్లలో సరిపడేంత భోజనం అందించండి.

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక** అన్న కాంటీన్లకు వచ్చే వారికి సరిపడేంత భోజనం వడ్డించాలని కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం స్విమ్స్ కూడాలిలో గల అన్న కాంటీన్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు బాగున్నాయా? సరిపడేంత వడ్డిస్తున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అక్కడ భోజనం తింటున్న వారిని అడిగి తెలుసుకున్నారు. అన్ని బాగున్నాయని వారు కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు వచ్చే వారికి సరిపడినంత భోజనం అందించాలన్నారు. ఆహార పదార్థాలు వృథా చేయకుండా తగినంత మాత్రమే తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆహార పదార్థాలను నాణ్యతతో, నిర్ణిత సమయంలో పంపిణీ చేయాలని తెలిపారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ గోమతి, తదితరులు ఉన్నారు.



## నూతన సిఐ గారిని కలిసిన జనసేన పార్టీ నాయకులు

**శిరివెళ్ళ:(నంది పత్రిక)** శిరివెళ్ళ మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆలమూరు గౌస్, పెసరాయి చాంద్ బాషా అధ్వర్యంలో... సిరివెళ్ల పోలీస్ స్టేషన్ నందు కొత్తగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ)నీ మర్యాదపూర్వకంగా కలిసి పండ్లు, పూలమాలతో సన్మానించిన సిరివెళ్ల మండల జనసేన పార్టీ నాయకులు. కొత్తగా వచ్చిన సిఐ గారిని కలిసిన వారిలో జనసేన పార్టీ క్రియా వాలంటీర్ ఖ తేజో నాథ్ (తేజ), షేక్ జబీవుల్లా, జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ సభ్యులు పోల నాగరాజు శెట్టి , మౌల హమీద్ సా,పెసరాయి చాంద్ బాషా, ఆలమూరు గౌస్, కోటపాడు గ్రామం జనసేన పార్టీ నాయకులు జిల్లెల జయసింహ రెడ్డి తదితర జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం కావాలి



## ఉగాది నాటికి 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక.....**జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం కావాలని, ఉగాది నాటికి 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.. బుధవారం ఆదోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్ లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి తో కలిసి మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, ఏజెన్సీ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటి నిర్మాణాల లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఉగాది నాటికి మొత్తం 14,400 గృహ నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్1), గ్రామీణ్2తో పాటు ఇప్పటికే ప్రారంభమైన అన్ని గృహ నిర్మాణాలను మార్చి నెలాఖరు నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా, ఏజెన్సీలతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్దిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి ప్రోత్సాహం, అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం ప్రతి దశకు సంబంధించిన నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నదని, ఆ సమాచారాన్ని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రజల నుండి పాజిటివ్ గా ఫీడ్‌బ్యాక్ రావాలన్నారు. అలాగే గృహ నిర్మాణాలకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం పొదుపు సంఘాల ద్వారా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణం ఏ దశలో ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగవంతమైన పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇంటి నిర్మాణాల్లో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, క్వాలిటీ తనిఖీలు నిర్వహించి మంచి ప్రమాణాలతో గృహాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన గడువులోపు గృహ నిర్మాణాల లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... గృహ నిర్మాణాల పురోగతిని రాష్ట్ర స్థాయిలో ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ క్షుణ్ణంగా పర్యవేక్షణ జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో కూడా గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కడా ఆలస్యం లేకుండా పనులు ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటినుండి క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలను నిరంతరం పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ఇళ్లను గరిష్టంగా రెండు నెలల లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆదోని రూరల్, ఆదోని అర్బన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 2,000 గృహ నిర్మాణాలను ప్రాధాన్యతగా భావించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించడంతో పాటు, నిర్మాణ సామగ్రి సరఫరా, నిధుల విడుదల, సాంకేతిక సహకారం వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆదోని డివిజన్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లు, కన్స్ట్రక్షన్ ఏజెన్సీలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమీక్షించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ చిరంజీవి , ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, ఎంపిడిఓ లు, హౌసింగ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కన్స్ట్రక్షన్ ఏజెన్సీ ల ప్రతి నిధులు పాల్గొన్నారు.



# ప్రైవేటు క్లినిక్కులు ప్రధమ చికిత్స కేంద్రాలే

## వైద్య బృందం తనిఖీలు





**బండి ఆత్మకూరు నందిపత్రిక జనవరి 21 :** నకిలీ సర్టిఫికెట్లు సృష్టించుకుని, నకిలీ వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. వచ్చిరాని వైద్యంతో పేద ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్థికంగా పేద ప్రజలను దోచుకుంటున్నారన్న ఫిర్యాదుల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రంగంలోకి దిగింది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ వెంకటరమణ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరులో బుధవారం వైద్య బృందం పలు ప్రైవేటు క్లినిక్కులలో తనిఖీలను చేపట్టింది. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్ బండి ఆత్మకూరు వైద్యాధికారి సవిత బండి ఆత్మకూరులో పలు క్లినిక్కులను తనిఖీ చేశారు. క్లినిక్కులను నిర్వహించే వ్యక్తులు ఏమి చదివారు? వైద్యానికి సంబంధించి ఎక్కడ శిక్షణ తీసుకున్నారు? వైద్యవృత్తికి సంబంధించి నిర్వాహకులకు ఎన్నేళ్ల అనుభవం ఉంది అన్న విషయాలపై వైద్య బృందం ఆరా తీసింది.ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు ప్రైవేటు క్లినిక్కు లలో తనిఖీలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. క్లినిక్కుల ముందర నేమ్ బోర్డులలో డాక్టర్ అన్న పదాన్ని పెట్టుకోరాదని అన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేయడం కూడా నేరం కింద పరిగణిస్తామని అన్నారు. హై డోస్ ఇంజక్షన్లు, స్టెరాయిడ్స్ వాడరాదని అన్నారు. క్లినిక్కులకు వచ్చే రోగులకు ఎలాంటి సెలైన్ బాటిల్లను ఎక్కించరాదని అన్నారు. ప్రైవేటు క్లినిక్లను నిర్వహించేవారు, పేద ప్రజలు వారి వద్దకు వచ్చినప్పుడు ప్రధమ చికిత్స మాత్రమే చేసిన తర్వాత సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపాలని ప్రోగ్రాం ఆఫీసర్ సూచించారు. అనుమతులు లేకుండా ప్రైవేటు క్లినిక్కులను నిర్వహిస్తే కేసులను నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు నాయక్ హెచ్చరించారు

# పీఎం సూర్య ఘర్, పీఎం కుసుం పథకాలు సమర్థవంతంగా అమలు కావాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




**కర్నూలు , నంది పత్రిక......**పీఎం సూర్య ఘర్ , పీఎం కుసుం పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పీఎం సూర్య ఘర్ , పీఎం కుసుం, తదితర అంశాలపై సీఎస్ సమీక్షించారు..ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి హాజరయ్యారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుం, పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం గురించి సీఎస్ కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ అంశాల్లో జిల్లాలో జరుగుతున్న పురోగతి గురించి వివరించారు. సమావేశంలో నెడ్ కాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరేంద్ర , ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయి ఈశ్వర్ రెడ్డి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఏపి ఎస్ పి డి సి ఎల్ ఎస్.ఇ ప్రదీప్ కుమార్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డిప్యూటీ ఇంజనీర్లు కర్నూలు నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించండి.



**నంద్యాల నుంచి తిరుపతి కి కొత్త ప్యాసింజర్ , మేమూ ట్రైన్ ఏర్పాటు చేయాలి.**

**సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ కు వినతి పత్రం అందించిన సన్నల సాయిరాం రెడ్డి.**

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 21( నంది పత్రిక ).** నంద్యాల రైల్వే ప్రయాణికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ కు సన్న ల సాయిరాం రెడ్డి వినతి పత్రం అందించారు. జనరల్ మేనేజర్ సేఫ్టీ ఇన్స్పెక్షన్ లో భాగంగా నంద్యాల రైల్వే స్టేషన్ ను, నంద్యాల బి గుంటూరు డౌబలింగ్ పనులను పరిశీలించారు.ఆయనకు నంద్యాల నుండి ప్రతి రోజు రేణిగుంట వైపు ప్రయాణిస్తున్న డెమో రైలు (77211/12) లోని మౌలిక సదుపాయాలు , ప్రజలకు అవసరమైన మరికొన్ని రైళ్ళను ఏర్పాటు చేయాలని సమగ్రమైనటువంటి వివరాలతో నివేదిక అందించారు.నంద్యాల నుండి రేణిగుంటకు ప్రతిరోజు వెళ్తున్న డెమో ట్రైన్ (77211/12) లో టాయిలెట్ సౌకర్యం కలిగిన భోగిలను ఏర్పాటు చేయాలి, టాయిలెట్లు అందుబాటులో లేకపోవడం వల్ల మహిళలు ,చిన్నపిల్లలు, వయోవృద్ధులు దివ్యాంగులు చాలా ఇబ్బంది పడుతున్నారు .ఈ ట్రైన్ ప్రతి రోజు రెండు వైపులా దాదాపుగా 600 కిలో మీటర్లు ప్రయాణిస్తుంది .ప్రయాణికులు , భక్తులు ఎక్కువగా వెంకటేశ్వర స్వామి దర్శనం కొరకు వెళుతున్నారు. నంద్యాల నుంచి రేణిగుంట కు ఉదయం పూట ప్రస్తుతం ఉన్న డెమో ట్రైన్ కు ఎదురుగా కొత్త మేమూ ట్రైన్ ఉదయం పూట ఏర్పాటు , నంద్యాల నుంచి తిరుపతి వైపు మధ్యాహ్న సమయం లో ట్రైన్ రేణిగుంటబినంద్యాల బి రేణిగుంట, నంద్యాల నుండి తిరుపతి వైపు రేణిగుంట కు తెల్లవారు జామున ప్రస్తుతం ఒక డెమో ట్రైన్ ఉదయం 6:00 గంటలకు , రాత్రి 9:00 గంటలకు ఒక ఎక్స్ప్రెస్ ట్రైన్ గుంటూరు బి నంద్యాల బి తిరుపతి ట్రైన్ లు రెండు మాత్రమే కలవు. ఈ రెండింటి మధ్య సమయ వ్యత్యాసం దాదాపుగా 15 గంటలు కలదు అన్నారు. ఈ సమయం లో పగటి పూట ఎటువంటి ట్రైన్ సౌకర్యం లేక పోవటం రైల్వే ప్రయాణికులకు బాధాకరం ప్రైవేట్ రవాణా సదుపాయం అనునది ఖర్చుతో కూడుకొన్నది, సురక్షితమైనది కాదు . ఈ సమయంలో పగటిపూట, మధ్యాహ్నం సమయం లో తిరుపతి వైపు కొత్త మేమూ ప్యాసింజర్ ట్రైన్ అందుబాటులోకి తేవాలని ,ప్రస్తుతం నడుస్తున్న డెమో ట్రైన్ లను మేమూ ట్రైన్ లు గా మార్పు చేసి ప్రయాణ సమయం తగ్గించాలని కోరారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శనం కోసం ప్రతిరోజు ఈ రూట్లో ఎక్కువ సంఖ్యలో భక్తులు ప్రయాణిస్తుంటారు, ఈ మార్గం లో కల కడప దర్గా ను ముస్లింలు ఎక్కువ సంఖ్యలో సందర్శిస్తారు, అంతేకాక నంద్యాల, కడప, ప్రొద్దుటూరు ఎర్రగుంట్ల ,జమ్మలమడుగు వైపు రైతులు వ్యాపారులు, దినసరి కూలీలు ,చిరు వ్యాపారులు ,విద్య , వైద్య అవసరాలు దృష్ట్యా ప్రయాణిస్తుంటారు అన్నారు.కర్నూలు బి విశాఖపట్టణం ట్రైన్ ను పున: ప్రారంభించాలని , ఆంధ్రా పూర్వపు రాజధాని నుంచి కోస్తా ఆంధ్రా ప్రాంతం, ఆర్థిక రాజధానిగా వున్న విశాఖ కు ట్రైన్ చేయాలని కోరుకున్నారు కాకినాడబిరాయచూరు ట్రైన్ ను పున ప్రారంభించాలని , నంద్యాల నుంచి గుంతకల్, ఆదోని, మంత్రాలయం రాయచూరు కి కనెక్టివిటీ కొరకు కోరుకున్నారు నంద్యాల రైల్వే స్టేషన్ నుంచి ప్రతి రోజు ప్రయాణిస్తున్న డెమో ట్రైన్ లు నంద్యాల బి రేణిగుంట, కర్నూలు, లు నంద్యాల రైల్వే స్టేషన్ లో 1 వ నెంబరు ఫ్లాట్ ఫారం లో ప్రారంభించాలని ప్రస్తుతం 3 వ నంబరు ఫ్లాట్ ఫామ్ లో ప్రారంభం అవుతుంటే మహిళలు , చిమ్ పిల్లలు, సీనియర్ సిటిజన్లు , వయో వృద్ధులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని తెలిపినారు. నంద్యాల నుంచి ప్రారంభం అవుతున్న లిడెమో ట్రైన్ ల (77211/212, ,77209/210) ప్రారంభ, చేరుకొనే సమయం లు మార్పు చేయాలి అని తెల్లవారు జామునే స్టార్ట్ అయ్యి, రాత్రి ఆలస్యంగా నంద్యాల చేరుకుంటున్నాయి అని , దీని వలన రెగ్యులర్ ప్రయాణికులు అనగా ఉద్యోగస్తులు, కూలి పనివారు , మహిళలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు అందరూ ఇబ్బందులకు గురి అవుతున్నారు అని నంద్యాల స్టేషన్ లో రేణిగుంట డెమో ట్రైన్ ప్రారంభ సమయం ఉదయం6:30 గంటలకు, కర్నూలు డెమో ట్రైన్ 6:40 గంటలకు,చేరుకొనే సమయం లు రాత్రి 8:00 గంటలకు , 8:30 గంటలకు ఉండేలా టైమ్ టేబుల్ సవరించాలి అని కోరుకున్నారులి. కరోనా టైమ్ లో రద్దు చేయబడిన ప్యాసింజర్ ట్రైన్ లు అయిన 56504/03, 56502/01, లను పునః రుద్దరణ చేయాలి అని , అన్ని ప్యాసింజర్ ట్రైన్ లను ఎక్స్ ప్రెస్ ట్రైన్లుగా మార్పు చేయటం వలన మా ప్రాంతం లో స్టాప్ లు కోల్పోయాము అని ,ప్యాసింజర్ ట్రైన్ లను నడపాలి అని సామాన్య, మిడిల్ క్లాస్ ప్రజలకు రైలు ప్రయాణం భారం కావటం మోపవద్దు అని కోరుకున్నారు.ఆంధ్రా లోని విశాఖ లో ఏర్పాటు అవుతున్న కొత్త జోన్ లో తిరుపతి కేంద్రంగా కొత్త గా బాలాజీ డివిజన్ ఏర్పాటు చేసి రాయలసీమ లోని రైల్వే ప్రాంతాలు అన్ని గుంతకల్ డివిజన్, బాలాజీ డివిజన్ లోనే వుండాలి అని , కొత్త డివిజన్ ఏర్పాటు లో ఆంధ్రా లో రైల్వే రిక్రూట్ బోర్డు ఏర్పాటు చేయాలి అని కోరుకున్నారు. రాయలసీమ కు కొత్త ఫిట్ లను ఏర్పాటు చేయాలి అని , కర్నూలు దగ్గర ఏర్పాటు అవుతున్న వర్క్ షాప్ పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించాలి అని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని కోరుకున్నారు . కానీ ఇంకా మరికొన్ని అంశాలను పూర్తి సమాచారంతో ఈ వేదికలో పొందుపరచడం జరిగింది కావున మా మనవిని మన్నించి కొత్త రైళ్లు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చాలని రైల్వే ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# శిరివెళ్ళ సీఐను కలిసిన టీడీపీ నాయకులు

## మాజీ జడ్పీటిసి యామ గుర్రప్ప



**శిరివెళ్ళ :-(నంది పత్రిక)** సిరివెళ్ల సీఐగా ఇటివల బాధ్యతలు చేపట్టిన సీఐ రామును శిరివెళ్ళ గ్రామ టీడీపీ నాయకులు బుధవారం నాడుమర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కొండబోయిన బాలచంద్రుడు, 5వ వార్డు మెంబర్ తిరుమల వెంకట రవి, సల్లా గోపాల్, పెద్దరాజులు సీఐ ని కలిసి పూలమాలలతో సత్కరించారు.

# డోన్ ఎంఎల్ఎ కోట్ల బేతంచెర్ల కు రాక.



**బేతంచెర్ల జనవరి 21( నందిపత్రిక).** కేంద్ర మాజీ మంత్రి,టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు,కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం నాడు బేతంచెర్ల మండలానికి విచ్చేయుచున్నారు. బేతంచెర్ల నగర పంచాయతి పరిధిలోని వివిధ కాలనీలకు అభివృద్ధి పనుల నిమిత్తం, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నిధులు మంజూరు చేయించడం జరిగింది.గురువారం ఉదయం 10 గంటలకు, బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని, సుందరయ్య కాలనీలో, సిసి రోడ్లకు, భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వారు తెలిపారు.

# పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా జిల్లాను గ్రీన్ ఎనర్జిగా తీర్చి దిద్దడం జరుగుతుంది

**ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నాం**

**జిల్లాలో116 ఎకరాలలో పీఎం కుసుం ప్రాజెక్టు నిర్మాణం**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్ కు వివరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జనవరి 21(నంది పత్రిక):** ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్ కు సూచించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పీఎం కుసుం, పీఎం సూర్య ఘర్ పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ట్రాన్స్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకానికి సంబంధించి 22,590 మంది ఎస్సీ, ఎస్టీల గృహాలపై సోలార్ వెలుగులు నింపేందుకు లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకానికి సంబంధించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వచ్చే జూన్ మాసం లోపల కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని సీఎస్ కు వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చి దిద్దడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి ఎస్సీ ఎస్టీ కాలనీలలోని ఇళ్ల యజమానులకు పిఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించి ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు నింపడమే లక్ష్యంగా అధికారులకు నిర్దేశించామన్నారు. నంద్యాల జిల్లాలో 116 ఎకరాలలో పీఎం కుసుం ప్రాజెక్టు నిర్మించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి 12 ఎకరాలు ప్రభుత్వ భూమి, 104 ఎకరాలు ప్రైవేటు భూమిలో పీఎం కుసుం ప్రాజెక్టును నెలకొల్పేందుకు చర్యలు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పథకానికి సంబంధించి ఎటువంటి భూ సమస్య లేదని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ కు నివేదించారు..




# కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయ వాదులకు మీడియేషన్ పై అవగాహనా కార్యక్రమం

**కర్నూలు నంది పత్రిక.....** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు గౌరవనీయులైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మరియు చెన్నై నుండి వచ్చిన మీడియేషన్ రీసార్స్ పర్సన్స్ రత్న తార మరియు శశి దేవి కర్నూలు బార్ అసోసియేషన్ నందు న్యాయ వాదులకు మీడియేషన్ పై అవగాహన నిర్వహించారు. శశి దేవి మాట్లాడుతూ మీడియేషన్ వల్ల కలిగే లాభాలు మరియు మీడియేషన్ ను ఉపయోగించి కేసులు ఎలా త్వరిత గతిన పరిష్కరించాలో న్యాయవాదులకు వివరించారు. న్యాయవాదులు తమ కక్షిదారులను మధ్యవర్తిత్వం దిశగా ఒప్పించేందుకు కృషి చేయాలన్నారు. కోర్టులో పెండింగ్ ఉన్న వీలైనన్ని ఎక్కువ కేసులు మీడియేషన్ దిశగా పరిష్కరించుకునేలా కృషి చెయ్యాలని కోరారు. మీడియేషన్ రూల్స్ మరియు రెగ్యులేషన్స్ మరియు యాక్ట్ ల గురించి న్యాయవాదులకు వివరించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరి నాద్ చౌదరి, సెక్రటరీ వెంకటేశ్వర్లు , బార్ మెంబెర్స్ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన ఇంటి స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గం.





**భూ కబ్జాదారులపై సీఎం చంద్రబాబుకు పిర్యాదు.**

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**

నందికొట్కూరు జనవరి 21( నంది పత్రిక ) ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఇంటి స్థలాలు ఇచ్చిందని, ఆ స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని వికలాంగులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికీ ఈ సమస్య తీసుకొని వెలుతానని, వికలాంగులకు న్యాయం జరిగేందుకు తాను అండగా ఉంటానని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.బుధవారం నందికొట్కూరు పట్టణంలో బైరెడ్డి నివాసం లో నియోజవర్గంలోని వికలాంగులతో కలసి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతూ 2004 వ సంవత్సరంలో నందికొట్కూరు పట్టణంలోని పగిద్యాల రోడ్డులో సర్వే నెంబర్ 229ఇూ, 229ఎ లో 12 ఎకరాల 5 సెంట్ల స్థలాన్ని తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నేను వికలాంగులకు ఇంటి స్థలాలకు కేటాయించడం జరిగిందనీ.450 ప్లాట్లను పంపిణీ చేశామన్నారు. నా హయం తర్వాత ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చిన వికలాంగుల ను ఎవ్వరూ కదిలించలేదన్నారు. దివ్యాంగులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న మేము వీరు భవిష్యత్తు బాగు పడితే ఒక 4000 మందికి నివాసం ఏర్పాటు చేసిన వారమౌతమని అనుకున్నాం అన్నారు. అయితే ఇప్పుడు ఒక దేవాదాయ శాఖ వారు ఒక బోర్డును వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల్లో బోర్డు ఏర్పాటు చేశారని, అక్కడి భూమిలో గల స్థలాన్ని చదను చేయించి ఒక టీడీపీ నాయకుడు కబ్జా చేయాలని ప్రయత్నం చేయడం చూస్తే వీరి ఆగడాలకు అంతులేకుండా పోతున్నాయని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చాలా స్థలాలను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పలుకుతున్న వీరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ, దేవాదాయశాఖలో కలుపుకుని ఈ వికలాంగుల స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని. ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్టవేసి వీరి పనులు జరిపించుకోవడం చేస్తున్న వీరిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని. వికలాంగులకు జరుగుతున్న ఈ అరాచక అన్యాయాన్ని కచ్చితంగా అడ్డుకుని వీరి న్యాయం జరిగేంతవరకు పోరాటం సాగిస్తామని బైరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. నందికొట్కూరు నియోజకర్గమే కాకుండా నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇలా వికలాంగులకు ఒకకాలనీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నితాను కోరుతున్నానన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా వికలాంగులకు ఇంటి స్థలాలను కేటాయించడం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నందికొట్కూరు నియోజకవర్గంలోనే జరగడం విశేషం అన్నారు.వీరికి ఇలా సాయం చేయడమే మేము చేసిన తప్పా అని కబ్జా చేస్తున్న వారిని అడుగుతున్నానని బైరెడ్డి నిలధీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ బాషా,లాలు ప్రసాద్, వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగన్న,టిడిపి నాయకులు పల్లె రఘురామిరెడ్డి,మురళిధర్ రెడ్డి,బంగారు వెంకటేశ్వర్లు, వివిధ మండలాలకు చెందిన వికలాంగులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రహ్మశ్రీ రాహు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి జయంతి





కర్నూలు నంది పత్రిక...... బ్రహ్మశ్రీ రాహు సాహెబ్ పండిత గానాల రామ్మూర్తి జయంతి కార్యక్రమాన్ని విజయవాడ మహానగరంలో గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ గారు మాట్లాడుతూ మా విశ్వబ్రాహ్మణ కులం నుండి మొట్టమొదటి మద్రాసు రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవి పొంది ఆ నాటికి బ్రిటిష్ గవర్నమెంట్ ని ఒప్పించి ఓసి వర్గానికి చెందిన మమ్ములను ముందుచూపుతో భవిష్యత్ తరాలకి రిజర్వేషన్ సంపాదించడం కోసం బిసి వర్గానికి మార్చటం కోసం అహర్నిశలు కృషిచేసి దేశంలో ఎన్నో కమ్యూనిటీ మీటింగ్ ఏర్పాటు చేసి బీసీల్లో చేర్చిన ఘనత రాహు బహుదూర్ గానాల రామ్మూర్తి కే చెందింది, విశ్వబ్రాహ్మణులకు పుట్టుకతోనే పేరు ముందు బ్రహ్మశ్రీ అనే అరుదైన పదాన్ని కొంతమంది కావాలనే ఉన్నత వర్గాలు తొలగించిన క్రమంలో ఆ విషయాలను కూడా కోర్టు ద్వారా శాశ్వతంగా విశ్వబ్రాహ్మణులకు చెందినదే బ్రహ్మశ్రీ అని పోరాడి సాధించిన గొప్ప ఘన చరిత్ర కలిగిన వ్యక్తి బ్రహ్మశ్రీ రాహు బహుదూర్ గానాల రామ్మూర్తి అని ఈ సందర్భంగా కొనియాడినారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా కార్పొరేషన్ డైరెక్టర్ తునికి పార్టీ శివ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు బ్రహ్మశ్రీ జవ్వాది కూర్మచార్యులు, విజయవాడ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గోల్తి శ్రీనివాస చక్రవర్తి, ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ, కడారు వెంకటేశ్వరరావు, పాల తీర్థపు శ్రీనివాసచారి, రేసు పురుషోత్తమ చారి, ధనాలకోట వాసు, కనితి శ్రీనివాస్ , మేడిది కోటేశ్వరరావు, బొండాడ వినోద్, తదితర విశ్వబ్రాహ్మణ సోదరులు సుమారుగా వందమంది ఫైబర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# స్వచ్ఛ కుప్పమే ధ్యేయం!




చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) జనవరి 21 : కుప్పం నియోజకవర్గం లోని 80 శాతం గ్రామీణ ప్రాంతాల పరిధిలో ఈ ఆటోల ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిస్తున్నట్లు బుధవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెట్ జీరో వేస్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి సారించామన్నారు. అదేవిధంగా కుప్పం నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ లేని విధంగా ఇంటింటికి వెళ్లి ఈ ఆటో ద్వారా చెత్త సేకరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ కుప్పం మన అందరి బాధ్యత అని, గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని కోరారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన అనుమతులు




**రూ.113.90 లక్షల రాయితీలకు కమిటీ ఆమోదం**

**ఈ నెల 24వ తేదీ నందికొట్కూరులో జాబ్ మేళా**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో, జనవరి 21(నంది పత్రిక):- సింగిల్ డెస్క్ విధానంలో అర్జీదారులు సమర్పించిన పరిశ్రమల అనుమతి దరఖాస్తులను నిర్ణీత గడువులోపే పరిష్కరించి, నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం మొత్తం 1470 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 1465 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పది దరఖాస్తుల విషయంలో అవసరమైన పత్రాలను అర్జీదారుల నుంచే సేకరించి, దరఖాస్తులను తిరిగి పంపకుండా పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీలు తదితర శాఖలు గడువులోపే అనుమతి ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాలోని 10 పరిశ్రమల యూనిట్లకు రూ.113.90 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

**యువత నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి** ఈనెల 24వ తేదీ నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 20 ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నాయని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో నిర్ణీత లక్ష్యాలను మించి జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, యువతి-యువకుల ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, జనవరి 21(నంది పత్రిక): జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ నందు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు, అనే ప్రభుత్వ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా కోఆర్డినేటర్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు..

# హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం




చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) జనవరి 21 : కుప్పం నియోజకవర్గంలో శాంతిపురం మండలం రాళ్ళబుదుగురులో గ్రేస్ మే రియా చారిటబుల్ ఎద్యుకేషనల్ ట్రస్ట్ వారు పోలీసు శాఖ సహకారంతో బుధవారం హెల్మెట్ పై నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాటక ప్రదర్శన ద్వారా హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం స్థానికులను ఆకట్టుకుంది. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని రాళ్ళబుదుగురు పోలీసులు హెచ్చరించారు. పోలీసులు మాట్లాడుతూ... ఎవరైనా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపినట్లైతే కఠిన చర్యలు తప్పన్నారు. వాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచంగా ఉపయోగపడుతుందన్నారు. హెల్మెట్ పై అవగాహన కల్పించడం పట్ల గ్రేస్ మేరియా చారిటబుల్ ఎద్యుకేషన్ ట్రస్ట్ వారికి పోలీసులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టి ఆరోగ్యరాజ్, జేసు మేరీ, పోలీసు శాఖ పరమేష్, గొల్లపల్లి కి చెందిన గంగరాజు, అలేఖ్య, జ్ఞానవతి, వేణు, రంజిత్, జ్ఞానేంద్ర, చందు పాల్గొన్నారు.




# భక్తులకు లోటు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయిస్తాం

**అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.**

**కొలనుభారతి దేవి ఆలయం పరిసరాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ**





కొత్తపల్లి - నంది పత్రిక : ఈనెల 23 వ తేదిన జరిగే వసంతపంచమి వేడుకల్లో భక్తులకు ఎటువంటి లోటులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయిస్తామని, భక్తులందరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారిని నాగజ్యోతి సూచించారు. బుధవారం కొలనుభారతి క్షేత్రంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసంత పంచమికి వేలసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని, వారి చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించుకొనేందుకు వస్తారన్నారు. వారు ఎటువంటి సమస్యలేకుండా అమ్మవారిని దర్శించుకొనేందుకు ప్రత్యేక క్యూలైన్లు, నీడకోసం టెంట్లు, సెమియానాలు, రవాణాకోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, ఎవరైనా అనారోగ్యాలకు గురిఅయితే ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా పురోహితులు కూడా భక్తుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. భక్తుల నుంచి ఎటుంటి పిర్యాదులు కాకుండా చూసుకోవాలన్నారు. అమ్మవారిని దర్శించుకొనే అందరికి భోజన వసతులు కూడా ఉంటాయన్నారు. ఛారుఘోషిని నదిని, కొలనును ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా భక్తులు స్నానాలు ఆచరించుటకు వీలుగా ఉంచాలన్నారు. ప్రస్తుతం 80 శాతం ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి నేటికి పూర్తి చేస్తామని చెప్పారు. ఆమె వెంట తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ దాసరి మేరి, డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, తదితరులు ఉన్నారు.





# నందికొట్కూరు మున్సిపాలిటీని ఆకస్మిక తనఖి చేసిన రీజినల్ డైరెక్టర్ నాగరాజు.




నందికొట్కూరు జనవరి 21 ( నంది పత్రిక ) నందికొట్కూరు మున్సిపాలిటీ బుధవారం రీజినల్ డైరెక్టర్ జి నాగరాజు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి తో కలిసి రీజనల్ డైరెక్టర్ జి నాగరాజు పట్టణంలోనే కంపోస్ట్ యాడ్ ను సందర్శించి పరిశీలించారు. అంతేకాకుండా పగిద్యాల రోడ్ లోనే అబుబుకర్ మసీదు లైన్ లో నూతనంగా వేస్తున్నటువంటి డ్రైనేజ్ కాలువల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని , కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ జంతువదశాల, మరియు డంప్ యార్డ్ నుండి వెలువడే దుర్గంతమైన వాసన పోగా ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు రీజినల్ డైరెక్టర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం నందు రీజనల్ డైరెక్టర్ సచివాలయ సిబ్బంది మరియు మున్సిపాలిటీ సిబ్బందితో సమావేశమై మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ నాజీర్, టిపిఓ రంగస్వామి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక రీచులు, స్టాక్ పాయింట్లపై ప్రత్యేక వరవేక్షణ చేయాలి..!

## డిఎల్ఎస్సి(జిల్లా స్థాయి ఇసుక కమిటీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప చీఫ్ బ్యూరో, జనవరి 21 నంది పత్రిక:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ ప్రక్రియ సజావుగా జరగాలని, ఇసుక రీచులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక లభ్యత, నూతన ఇసుక రీచ్ ల గుర్తింపు వంటి అంశాలపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా లతో కలసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డిఎల్ఎస్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. నూతన ఉచిత ఇసుక పాలసీ ప్రకారం ఉచిత ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలనీ, స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుక రేట్స్ ను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఆయా రెవెన్యూ డివిజన్ల పరిధిలోని అన్ని ఇసుక రీచులను పరిశీలంచాలని ఆర్డీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడ డీసిల్టేషన్ పాయింట్లు, కొత్త ఇసుక రీచుల ప్రతిపాదనలు, గుర్తింపు, సీసీ కెమెరాల పనితీరు మొదలైన అంశాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో త్వరలో అధిక సంఖ్యలో నిర్మాణాలు ప్రారంభం కనున్నాయిని.. భవిష్య అవసరాలకు సరిపడా ఇసుక నిల్వలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని 10 ఇసుక స్టాక్ పాయింట్లలో 3,97,840 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. జిల్లాలో కొత్తగా మరేళ్ల మడక, కొండవాండ్ల పల్లె, సంబంటూరు, వెంకాయపల్లె లలో నాలుగు ఇసుక రీచులను గుర్తించడం జరిగిందన్నారు. అలాగే 6 సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచుల నిర్వహణకు టెండర్లను ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి కొరత లేకుండా సులభతరంగా ఇసుక రవాణా జరిగేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇసుక రీచులను సంబందిత అధికారులు తరచుగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ప్రజలకు పారదర్శకంగా అందించాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద రవాణా చార్జీలు ఎక్కువగా లేకుండా అందరికీ సులభతరంగా ఉండేలా చూడాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏ మాత్రం అవకాశం లేకుండా.. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గట్టి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని స్టాకు పాయింట్లు, ఇసుక రీచుల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిఘా పర్యవేక్షణను అమలు చేయాలన్నారు. అలాగే ప్రతి స్టాక్ పాయింట్ వద్ద సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలన్నారు. అలాగే ఆర్డీవోలు తమ పరిధిలోని స్టాక్ రీచ్ లను తనిఖీ చేసి అక్కడి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. ఇసుక పంపిణీ ప్రక్రియ నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డిడి సుబ్రమణ్యం, రీజినల్ ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులు, భూగర్భ గనుల శాఖ, పిసీబీ శాఖ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి..!

## ఇంజనీరింగ్ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక :** జిల్లాలో పెండింగ్ లోవున్న అన్ని రకాల నిర్మాణ పనులను.. ఈ ఆర్థిక సవత్సరంలోగా పూర్తి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై.. ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధిలో భాగంగా.. జిల్లా మినరల్ ఫండ్ ద్వారా నిర్మిస్తున్న వివిధ రకాల పెండింగ్ పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి రెండవ వారంలోగా పనులను పూర్తి చేసి.. ప్రారంభం కానీ పనులను రద్దు చేయాలన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చేపట్టిన అన్ని రకాల నిర్మణాలను నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో.. ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే.. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా.. జిల్లాలో ఎంపికైన మండలాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అంతేకాకుండా ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే.. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో చేపట్టాల్సిన అభివద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో.. సీపీవో హాజరతయ్య, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్&బి, ఎస్ఎస్ఏ, హౌసింగ్, డబ్ల్యుఆర్డీ, డ్వామా, మైన్స్, తదితర శాఖల జిల్లా అధికారులు తదితర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



**బద్వేల్, జనవరి 21( నంది పత్రిక):** బద్వేల్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వి. మల్లేష్ బుధవారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సంజీవిని హాస్పిటల్‌లోని స్కానింగ్ సెంటర్, మెడికల్ స్టోర్ మరియు ల్యాబ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సత్యదేవ్ హాస్పిటల్‌ను సందర్శించి అక్కడ అందుతున్న ఓపి (ఒపీ) సేవలు, ల్యాబ్ మరియు మెడికల్ స్టోర్ నిర్వహణను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వైద్యాధికారి డాక్టర్ పి. శరత్ చంద్ర, హెల్త్ సూపర్వైజర్ వి. శివరామిరెడ్డి, డి. వెంకటేశ్వర్లు, కె. వీరాంజనేయులు మరియు ఆయా ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఐద్వా14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి.

## అల్పుగొండ సావిత్ర ఐద్వా మండల కార్యదర్శి.



**కేసముద్రం, జనవరి 21(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో హైదరాబాదులో జరిగే14వ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వాల్ పోస్టర్ ను కేసముద్రం ఐద్వా మండల కార్యదర్శి అల్పుగొండ సావిత్ర బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్పుగొండ సావిత్ర మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే ఐద్వా జాతీయ మహాసభలకు దేశంలోని నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, కేసముద్రం మండలం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ సుజాత, జల్లె పద్మ, కొమ్ము సుకన్య, వల్లందాస్ ప్రమీల, పందుల రాజేశ్వరి, ఉబ్బపల్లి సాయమ్మ, కొమ్ము పెద్ద కనకమ్మ, కొమ్ము కళమ్మ, వల్లందాస్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకం పొరపాట్లను సరిచేసే రాజముద్రతో రైతులకు అందించాలి :జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు/పెదపాడు , జనవరి, 21 :** ఎటువంటి తప్పుఒప్పులకు ఆస్కారం లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో రైతులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పెదపాడు మండలం వసంతవాడ గ్రామ సచివాలయం కార్యాలయంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో ఈ కెవైసి ., పట్టాదార్ పాస్ పుస్తకాలలో మార్పులు, పొరపాటుగా ముద్రించిన వాటిని సరిచేసి రెవిన్యూ సిబ్బంది అందిస్తున్నారా? లేదా ? అని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల జారీలో రైతులను రెవిన్యూ సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అనే విషయాన్నీ కూడా కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మీ భూమి.. మీ హక్కు కార్యక్రమం కింద పట్టాదార్ పాస్ పుస్తకంలో పొరపాట్లను సరిచేసి రాజముద్రతో రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. రైతులు తమ వివరాలను ఈ కెవైసి చేసుకుని, వారి పట్టాదార్ పాస్ పుస్తకాలలో ఏమైనా పొరపాటు ముద్రణ ఉంటే వాటి వివరాలతో దరఖాస్తు చేస్తే వెంటనే వాటిని సరిచేసి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించడం జరుగుతుందని, రైతులందరూ ఈ ఆవాసకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పెదపాడు తహసిల్దార్ కృష్ణ జ్యోతి ఎంపీడీవో అమీలుజమ, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం జాతరకు మార్కెట్ కు సెలవులు ఇవ్వాలి.

## మార్కెట్ సూపర్ వైజర్ కు వినతిపత్రం అందజేత.



**కేసముద్రం, జనవరి 21(నంది పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన మేడారం జాతర సమయంలో మార్కెట్ కు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని కోరుతూ ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సూపర్ వైజర్ సునీల్ కు వినతిపత్రం అందజేశారు. మేడారం జాతర జనవరి 28 నుండి 30 వరకు జరుగుతుందని, మార్కెట్ లో పనిచేస్తున్న కార్మికులు పోయివచ్చేలా అవకాశం కల్పించాలని, 28 నుండి 30 వరకు వ్యవసాయ మార్కెట్ కు బందు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామ వెంకన్న, బోడ వీరన్న నాయక్, సోమారపు యాకన్న, దుగ్గిరాల వెంకన్న, సింగిరెడ్డి కర్ణాకర్, అందే భాస్కర్, ఆంగోత్ కృష్ణ, శ్రీను, రాజు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి సోషల్ మీడియా కన్వీనర్.



**కేసముద్రం, జనవరి 21(నంది పత్రిక):** బుధవారం మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో కేసముద్రం సోషల్ మీడియా కన్వీనర్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ లో చేరారు. కేసముద్రం లోని బిఆర్ఎస్ మండల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ కు గులాబి కండువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. శ్రీనివాస్ తో పాటు బోడ నిఖిల్ యాదవ్, నూకల హరీష్ యాదవ్, ఐరండ్ల గణేష్ యాదవ్, దూదిమెట్ల మల్లికార్జున్‌లు కూడా బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు హరీష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు వీరు నాయక్, నరసింగం వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల సుధాకర్, వంగాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షల విలువైన సైకిళ్లు, డ్యూయల్ డెస్క్ బెంచీల వితరణ.

**కాట్రపల్లి, జనవరి 21(నంది పత్రిక):** కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం మిడ్ వెస్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు రూ.3 లక్షల విలువైన 32 సైకిళ్లు, 20 డ్యూయల్ డెస్క్ బెంచీలను బుధవారం విరాళంగా అందజేశారు. విద్యార్థుల చదువుకు విరాళాలు ఎంతో ఉపయోగపడతాయని, గ్రామ సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, పాఠశాల యాజమాన్యం పేర్కొంటూ మిడ్ వెస్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్ వెస్ట్ లిమిటెడ్ జీఎం మూల వినయేందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్ఆర్ రామకృష్ణ, విజయపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని



**మహానంది, జనవరి 21 (నంది పత్రిక):-** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో పశు వైద్యులు డాక్టర్ శివానంద్ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ..ప్రభుత్వం పాడి రైతులకు గ్రామల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. విజయవాడ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ దుర్గ ప్రసన్న బాబు మాట్లాడుతూ.. రైతుల ఆర్థిక పురోభివృద్ధి పశువుల ఆరోగ్యంపైనా ఆధారపడి ఉంటుందన్నారు. కావునా పాడి పశువులకు సరైన సమయంలో వైద్యం అందించాలన్నారు. వైద్య శిబిరాలను పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి రైతులు, సన్నజీవాల కాపరులు తమ జీవాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.పశు వైద్యులు శివానంద్ మాట్లాడుతూ.. ఈ నెల 19 నుంచి 27వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో 250 పశువుకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పశు సమర్థత డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట సుబ్బారెడ్డి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత



**మహానంది, జనవరి 21 (నంది పత్రిక):-** బాల్య వివాహాలను అరికట్టడం మన అందరి బాధ్యత అని బాలల పరిరక్షణ విభాగం అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది పుణ్యక్షేత్రం లో ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఏఎస్ఐ మౌలాలి మాట్లాడుతూ.. మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే వివాహాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. ఒకవేళ జరుగుతున్నట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098,100 ఫోన్ చేసి తెలపాలన్నారు. అనంతరం బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలను, ఫోక్సో చట్టం, శిక్షల గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆలయ ఏఈఓ మధు సమక్షంలో భక్తులతో ప్రతిజ్ఞ చేయించి, బాల్య వివాహాల వల్ల అనర్థాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ దర్గయ్య, ఆలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోళ్ళ రాజేష్ సహకారంతో 30 మంది నిరుద్యోగులకు నిరుద్యోగ వికాస భృతి పంపిణీ..



## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గసభ్యులు, 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్..

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 21 ( నంది పత్రిక ) ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న, భారతరత్న, నోబుల్ శాంతి గ్రహీత మదర్ థెరిస్సా స్ఫూర్తితో గోళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో 30 మంది నిరుద్యోగులకు నిరుద్యోగ వికాస భృతిని బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గసభ్యులు, 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ పాల్గొన్నారు. గోళ్ళ రాజేష్ కార్యక్రమాల సమన్వయకర్త, నంద్యాల పట్టణ ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు నూర్ బాషా మాట్లాడుతూ నంద్యాలలోని స్థానిక ఆనంద్ కాంప్లెక్స్ లోని కార్యాలయంలో గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసుకుని మూడు సంవత్సరాలుగా ఎలాంటి ఉపాధి లేక ఉన్న యువతకు ప్రతి నెల రెండు వేల రూపాయలు నిరుద్యోగ వికాస భృతి పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది డిగ్రీ, పీజీ విద్యార్థులకు 2000 రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ గోళ్ళ రాజేష్ తనవంతుగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కౌలు రైతులకు ఒక్కొక్కరికి 3 వేలు, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు ఒక్కొక్కరికి 2 వేలు, నిరుద్యోగులకు ఒక్కొక్కరికి 2 వేల చొప్పున ఇవ్వడం మాములు విషయం కాదన్నారు. ఇదే స్ఫూర్తితో మరి కొందరు సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వస్తారని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం నంద్యాలను వదిలి వెళ్ళినా తాను సంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని నంద్యాల ప్రజలపై ఉన్న ప్రేమాభిమానాలతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తానని చెప్పడం ఆయన గొప్ప మనసుకు



నిదర్శనమన్నారు. ఇటీవల వికలాంగులకు 60 మందికి ఒక్కొక్కరికి 2000 చొప్పున పెన్షన్లు అందజేయడం, మున్సిపల్ టౌన్ హాల్లో మంగళవారం జరిగిన కృత్రిమ అవయవ పరికరాల పంపిణీ కార్యక్రమంలో కూడా తన వంతు కర్తవ్యంగా 30 వేల రూపాయలు సాయం చేశాడని ఆయన వివరించారు. నంద్యాల ప్రజల తరపున ఆయనకు ధన్యవాదాలు తెలిపినట్లు శ్యాంసుందర్ లాల్ పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గసభ్యులు ఉస్మాన్ బాషా మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ రెండు నెలల్లోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నంద్యాల ప్రజల ఆదరాభిమానాలు, అభిమానం చూరగొన్నారని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి: ఎస్ఇసి రాణి కుముదిని.



మహబూబాబాద్, జనవరి 21(నంది పత్రిక):పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను నియమించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కెమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని సూచించారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం, మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.పి.ఓ హరిప్రసాద్, డీఈవో రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు, కేసముద్రం, డోర్నకల్, మరిపెడ మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# యూనిక్ స్టోర్ కు లక్కి డిప్ ద్వారా లభించిన విశేష స్పందన ..

## లక్కిడిప్ ద్వారా స్కూటీని కైవసం చేసుకున్న హుస్సేన్ బాషా ..



నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ; నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో హీరో అండ్ టీవీఎస్ షో రూమ్ ఎదురుగా కనబడే యూనిక్ స్టోర్ ఆధ్వర్యములో డిసెంబర్ 21 వ తేదీ మొదలు పెట్టి దాదాపుగా నెల వరకు లక్కిడిప్ కార్యక్రమాన్ని మొదలుపెట్టి 2026వ సంవత్సరం జనవరి 21వ తేదీ లక్కీ డిప్ లో పేరు తగిలిన వారికి ఎలక్ట్రిక్ స్కూటీ తో పాటు ఇతర బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో యూనిక్ స్టోర్ అధినేత అనీస్ పటాన్ , సోయబ్ పఠాన్ , రషీద్ పఠాన్ పాల్గొన్నారు. యూనిక్ స్టోర్ లో పర్చేస్ చేసిన కస్టమర్ బ్రిజేష్ పటేల్ మాట్లాడుతూ అత్యాదునికంగా చాగలమర్రి పట్టణములో ఎక్కడ లేని విధంగా యూనిక్ స్టోర్ ఏర్పాటు చేసినందుకు గర్వపడుతున్న అని తెలిపారు.ప్రొద్దుటూరు , హైద్రాబాద్ మహానగరాల్లో దొరికే బట్టల కన్నా రీజనబుల్ రెట్లతో పాటు అతి తక్కువ ధరకే మన చాగలమర్రి పట్టణములో బ్రాండెడ్ బట్టలు మన యూనిక్ స్టోర్ లో విక్రయిస్తున్నారు అని తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.అదే విధంగా సామాన్య కస్టమర్లు కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అందుబాటు ధరల్లో యూనిక్ స్టోర్ లో ఇస్తున్నారు అని చాలా బట్టలు కొన్నామని ప్రభుత్వ ప్రాధానోపాద్యాయుడు సుబ్బరాయుడు తెలిపారు. లక్కిడిప్ కార్యక్రమంలో సోయబ్ పఠాన్ కుమార్తె సీహ చేతులమీదుగా ఓపెన్ చేయించారు.యూనిక్ స్టోర్ అధినేత అనీస్ పఠాన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో లక్కీ డిప్ లాంటివి పెడతామని తెలిపారు.మొదటగా ఎలక్ట్రిక్ స్కూటీ లక్కిడిప్ ద్వారా పెయింటర్ పని చేస్తున్న కార్మికుడు కోటగడ్డ వీధికి చెందిన హుస్సేన్ బాషా అనే యువకుడికి లక్కి చాన్స్ తగిలింది.హుస్సేన్ బాషా మాట్లాడుతూ యూనిక్ స్టోర్ లో నేను కొన్న బట్టలకు నాకు లక్కిడిప్ ద్వారా ఇలాంటి స్కూటీ దక్కడం చెప్పలేనంత సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో రషీద్ పఠాన్ , సోయబ్ పఠాన్ , అనీస్ పఠాన్ , అజ్మల్ జబి ,కాంప్లెక్స్ అధినేత ఖాదర్ భాష,దాదాపీర్ , సుబ్బరాయుడు , కస్టమర్లు , తదితరులు పాల్గొన్నారు.



# కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చెంతన రైల్వే స్టేషన్ నిర్మించాలి..!

## భక్తుల సౌకర్యార్థం 'నందివర్గం'లో రైలు నిలుపుదల కావాలి.

## దక్షిణ మధ్య రైల్వే జీఎంకు భక్తులు, గ్రామస్తుల విన్నపం.



నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . (నంది పత్రిక ):ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సమీపంలోని నందివర్గం వద్ద రైల్వే స్టేషన్ను ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్‌కు విన్నవించారు. బుధవారం గుంటూరు – గుంతకల్లు మార్గంలో రైల్వే డబ్లింగ్, విద్యుదీకరణ పనుల తనిఖీ కోసం నంద్యాల విచ్చేసిన ఆయనను ఆలయ ఈవో ఎం.రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణ శర్మ, సురేష్ శర్మ, బి. సుబ్బారెడ్డి తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన కొత్తూరు క్షేత్రానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, రైలు సౌకర్యం లేకపోవడంతో సుదూర ప్రాంతాల వారు ఇబ్బందులు పడుతున్నారని వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. నందివర్గంలో స్టేషన్ నిర్మిస్తే కొత్తూరుతో పాటు చుట్టుపక్కల ఉన్న గగ్గటూరు, అనుపూరు, జిల్లెల్ల, గోపవరం వంటి పలు గ్రామాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకోవాలని భక్తులు, గ్రామస్తులు కోరారు.లి



# శ్రీ మఠంలో కర్ణాటక రాష్ట్ర ఐజీ డాక్టర్ పిఎస్ హర్ష



మంత్రాలయం , జనవరి 21, నంది పత్రిక :- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్ర ఐజి డాక్టర్ పిఎస్ హర్ష బుధవారం రాత్రి వచ్చారు. వీరికి మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత .మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారికి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు రాఘవేంద్ర మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట కర్ణాటక అడిషనల్ ఎస్పీ కుమారస్వామి , ఎస్ఐ భీరప్ప , ప్రోటోకాల్ కానిస్టేబుల్ శంకర్ గౌడ్ , తదితరులు ఉన్నారు.

# శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుని సన్నిధిలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ పూజలు

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



పాణ్యం. ఎస్.కొత్తూరు. నంది పత్రిక. జనవరి 21:పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రోహిత్ శర్మ, కృష్ణయ్య స్వామి,సూర్యనారాయణ స్వామి సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి అర్చన అభిషేకము తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మండపం నందు శాలువాలు శేష వస్త్రములతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిలటరీ సుబ్బారెడ్డి, చౌదరి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అగ్నిమాపక నిరోధాలకు గట్టి చర్యలు చేపట్టాలి ఎక్కడ ముందు గుండు సామాగ్రి తయారీ జరగకూడదు: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అగ్నిమాపక శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మందు గుండు సామాగ్రి తయారీకి ఏ ఒక్కరికి అనుమతులు లేవని, ఎవరైనా తయారుచేసినట్లు తెలిస్తే సంబంధిత అధికారులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అగ్నిమాపక నిరోధానికి ప్రతి నెల ఒక కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ సేవలపై ప్రజలలో మంచి స్పందన కనిపించాలని, ఏదైనా డబ్బులు వసూలుకు పాల్పడినట్లు ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు ఏడు ఫైర్ ఇంజన్లు ఉన్నాయని, జిల్లాకు అదనంగా మరో రెండు కొత్త ఫైర్ ఇంజన్ లు మంజూరయ్యా అని తెలిపారు. వాటిలో ఒకటి భీమవరం, మరొకటి పాలకొల్లుకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరిశ్రమలు, హాస్పిటల్స్, స్కూల్స్, పెట్రోల్ బంక్స్, వాణిజ్య సముదాయాలు, అపార్ట్మెంట్లో తదితర నిర్మాణాలకు అన్నింటికీ తప్పకుండా ఫైల్ సేఫ్టీ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఫైర్ ఫైటింగ్ ఎక్విప్మెంట్ అంతా మంచి కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అగ్నిమాపల శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఏడు నియోజకవర్గాల సహాయ అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.



# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

## విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.

కర్నూలు నంది పత్రిక.......



జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**వాహనాల తనిఖీలు** అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు** రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

**రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు** మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు







శ్రీశైలం జనవరి 21(నంది పత్రిక) దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఎస్.కె. ఎన్. కళాక్షేత్రం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివోహం, కాలభైరవాష్టకం, శివతాండవం, హిమగిరితనయ, శివాష్టకం, ఆర్ధనారీశ్వరస్తోత్రం తదితర గీతాలకు సంవేదశ్రీ, మేఘనశ్రీ, కృత్తిక, నిత్యశ్రీ, ధరణిప్రియారెడ్డి, తేజశ్రీ, వరుణ్య, పునర్వీక, కోమలి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణకు వినూత్నమైన ఆలోచనలతో అధికారులు కార్యాచరణ రూపొందించాలి.




**ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి**

**రోడ్డు భద్రత, ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై యువతకు, కళాశాల విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక** బుధవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన రోడ్డు భద్రత కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రవాణా, పోలీస్, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఎన్.హెచ్ అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన భద్రత చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ముందుగా జిల్లా రవాణా అధికారి గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై తీసుకున్న చర్యల నివేదికను జిల్లా కలెక్టరకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో నమోదైన రోడ్డు ప్రమాదాల గణాంకాలను నెలవారి సమీక్షించి, ప్రమాదాలకు గల కారణాలపై విస్తృతంగా చర్చించారు. 2025 సంవత్సరములో జిల్లాలో 520 రోడ్డు ప్రమాదాలలో 214 మంది మరణించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాలు జరగడంపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ద్విచక్ర వాహనాల ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణమే సవరణ చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియమాల అమలును కఠినతరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం, సెల్ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేయడం, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్ల మలుపు ప్రాంతాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించని వాహనం యజమానులపై కేసు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయాలన్నారు. వాహనదారులు ఇష్టానుసారం రోడ్ల పక్కన వాహనాలు పార్కింగ్ చేయకుండా మార్కింగ్ చేసి ఆ ప్రదేశాల్లో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు నిర్దేశించకపోవడంతో ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారని, దీని వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా ప్రదేశాల్లో ఆక్రమణలను తొలగించి పార్కింగ్




ప్రదేశాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై విచ్చలవిడిగా పశువులు సంచరించడం వల్ల కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పశువుల యజమానులతో మాట్లాడి రోడ్లపై వదలకుండా చూడాలన్నారు. భీమవరం పట్టణంలోని ముఖ్య ప్రాంతాలలో వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు సిద్ధం చేయాలన్నారు. రోడ్డు మార్జిన్లు ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులు వినూత్నమైన ఆలోచనలతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో రోడ్డు భద్రతా చర్యలను పాటించాలని, అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియంత్రణకు బాధ్యతగా మెలగాలని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవలసిన తక్షణ చర్యలపై రవాణా శాఖ రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితర అధికారులతో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్ పీ బీమారావు, జిల్లా రవాణాశాఖ అధికారి కె ఎస్ ఎం వి కృష్ణారావు, భీమవరం డిఎస్ పి రఘువీర్ విష్ణు, నరసాపురం డిఎస్పి శ్రీ వేద, తాడేపల్లి గూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఇ.ఇ ఏ.శ్రీనివాసరావు, డి అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతాబాయి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలి

**డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక** రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి చేపట్టవలసిన అభివృద్ధి పనులకు, అవసరమైన నిధుల సమీకరణకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తయారుచేసిన నివేదికలను బుధవారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు ఘాట్లు అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, తాత్కాలిక శిబిరాలు, మరుగుదొడ్ల ఏర్పాటు వంటి అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. గోదావరి పుష్కరాలకు సంబంధించి చేయవలసిన అభివృద్ధి పనులు, కావలసిన నిధులు సమీకరణకు ఆయా శాఖలు అందజేసిన నివేదికలను, తమ పరిధిలో చేపట్టాల్సిన పనుల వివరాలు, అంచనా వ్యయాలు,సంబంధించి సమర్పించిన నివేదికలను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం.రామనాథరెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు, ఆర్ అండ్ బి ఎస్.ఈ ఎన్.శ్రీనివాస్ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాస్ రావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి, విద్యుత్ శాఖ అధికారి పి. ఉషారాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వందమంది విద్యార్థులకు సరిపడ ప్లేట్స్ పాఠశాలకు వితరణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 21, నంది పత్రిక** ఆవోపా ఆధ్వర్యంలో శాశ్వత శాశ్విత సేవానిధి కార్య క్రమాలలో భాగంగా కీర్తిశేషులు కసెట్టి మునిస్వామి జ్ఞాపకార్థము ఆయన కుటుంబ సభ్యులు బుధవారం ఆళ్లగడ్డ పట్టణం లోని బివిఆర్ నగర్ ఎంపీపీ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు సరిపడ ప్లేట్స్ మధ్యాహ్న భోజనము కొరకు పాఠశాలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్ రావు ఆయన సతీమణి సుజాత లు హాజరై యిదే రోజు తమ మనవడు హర్షద్ నంద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్లేట్స్ పంచి, మా మనవడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, బోనగిరి కృష్ణమూర్తి, సురే జగదీష్, టంగుటూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆక్వా చెరువుల అప్సడ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెలాఖరు నాటికి నూరు శాతం పూర్తి కావాలి.






**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక**కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆక్వా చెరువుల అప్సడ రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మత్స్యశాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,32,000 ఎకరాలలో ఆక్వా సాగు జరుగుతుందని, ఇప్పటివరకు 65,704 ఎకరాలు ఆక్వా సాగు అప్సడలో రిజిస్ట్రేషన్ జరిగిందని, 39,816 ఎకరాలు అప్సడలో రిజిస్టర్ కావలసి ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి నూరు శాతం అప్సడలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయించాలని మత్స్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ కారణాల దృష్ట్యా 25, 315 ఎకరాల రిజిస్ట్రేషన్ కు అవకాశం లేదన్నారు. ఆక్వాకల్చర్ చెరువులు, రొయ్యల సాగు రైతులు అందరూ వెంటనే అప్సడలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ద్వారా చట్టబద్ధ అనుమతి, ప్రభుత్వ పథకాల లబ్ధి, వివాదాల నివారణ వంటి ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు. అప్సడ రిజిస్ట్రేషన్ పై డైరెక్టర్లు కూడా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అప్సడ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా అప్సడలో జిల్లాకు సంబంధించి నూతనంగా నియమించబడిన డైరెక్టర్లు వేగేసిన సత్యనారాయణ రాజు, రాసమళ్ల వీరయ్య, సాయి మనోహర రాజు, రాష్ట్ర ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.రామరాజులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దుస్సాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.తొలుత స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డు 2026 క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్, సహాయ సంచాలకులు ఎల్ఎల్ రాజు ప్రసాద్, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, ఎంపీడీవోలు, ఎఫ్ డి ఓ లు, జిల్లా మత్స్య శాఖ సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, లక్ష్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 21 నంది పత్రిక** గునుపూడి రైతు బజార్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల, బీసీ సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థినిలతో సమావేశమై వారితో అనేక విషయాలపై మాట్లాడుతూ సమాధానాలను తెలుసుకున్నారు. ఎలా చదువుతున్నారు, హాస్టల్ లో వసతి ఎలా ఉంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా, అందరికీ మంచాలు, దోమతెరలు ఉన్నాయా తదితర విషయాలపై ఆరా తీశారు. హాస్టల్లో వుండి ఇంజనీరింగ్ చదువుకుంటూ క్యాంపస్ ప్లేస్మెంట్ కు ఎంపికైన జోగి వినీత, హెప్సిబా, సుస్మిత విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. మీరు ఎలా ప్లేస్మెంట్స్ సాధించారో మీతో వసతి గృహంలో ఉంటున్న పాఠశాల విద్యార్థులకు వివరించాలని, వారితోనే స్వయంగా మాట్లాడించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ క్రమశిక్షణ, శ్రద్ధతో లక్ష్యంపై దృష్టి సారించాలని, అప్పుడే లక్ష్యాలను సాధించగలరన్నారు. అందరూ కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి ఉత్సాహం చూపించడం కన్నా సివిల్, ఎలక్ట్రానిక్స్, బిసిఎ వంటి కోర్ కోర్సులను చదవడం ద్వారా మంచి ప్రయోజనం ఉంటుందని వివరించారు. చదువుతోపాటు సమాజంపై అవగాహనతో స్వతహాగా జీవించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉత్తమంగా ఉంటుందని, కౌన్సిలర్స్ ను కూడా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మాత్రమే ప్రభుత్వం ఒకేషనల్ కోర్సులను 12 కోర్సులు నందు అందించడం జరుగుతుందని, ప్రస్తుతం తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు జరుగుచున్నయన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో 6 నుండి ఎనిమిదవ తరగతి విద్యార్థులకు కూడా ఒకేషనల్ కోర్సులను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఒకేషనల్ కోర్సులు నందు శిక్షణ పొందిన విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఏమి చదవాలి అనే మీమాంస ఉండదని, ఒక చక్కటి దారి ఏర్పడుతుంది విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు.అనంతరం వంటగదిని, ఆహార పదార్థాలను, విద్యార్థుల వసతి గదులను స్వయంగా పరిశీలించి మంచాలు, దోమతెరలు, కిటికీలకు మెష్, తదితర వాటని పరిశీలించారు. ఈ సందర్భంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణ్ కుమారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆకుల సూరిబాబు, ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల హెచ్ డబ్ల్యు ఓలు సిహెచ్ భానుమణి, జి.శ్యామల, వసతి గృహం విద్యార్థులు ఉన్నారు.

# మండేమెలిగే పండుగతో మహా జాతర శుభారంభం





**- ఘనంగా మండేమెలిగే పండుగ**

**- సమ్మక్కసారలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**- గ్రామమంతా పండుగ కళ ప్రతి ఇంటా సందడి నెలకుంది.**

**- మహాజాతరకు వారం ముందే ఆధ్యాత్మికత వీరాజిల్లుతుంది**

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 21 ( నంది పత్రిక)** ఆదివాసీ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు ముందు జరిగే 'మండేమెలిగే' పండుగ బుధవారం మేడారంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పండుగతోనే మహాజాతర శుభారంభమైందని భక్తులు భావిస్తారు. జాతరకు వారం రోజుల ముందే జరిగే ఈ ఉత్సవాన్ని 'గుడి మెలిగే పండుగ'గా కూడా పిలుస్తారు. ఈ నెల 28 నుంచి 31 వరకు జరగనున్న మహాజాతర నేపథ్యంలో మేడారం గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. తెల్లవారుజామునే పూజారులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాల ప్రాంగణాల్లో అలుకు పూతలు చేసి, రంగురంగుల ముగ్గులతో వీధులు, గుడులను సుందరంగా అలంకరించారు. గంటలు, వస్త్రాలు, ఉతకొమ్ములు, మువ్వలు తదితర పూజా సామగ్రిని శుద్ధి చేసి పండుగకు సిద్ధం చేశారు. కన్నెపల్లిలో సమ్మక్క గుడి వద్ద, మేడారంలో సారలమ్మ గుడిలో మండేమెలిగే పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

**పల్లెదేవతలకు ప్రత్యేక పూజలు** డోలి వాయిద్యాల మధ్య గ్రామ దేవతలైన బొడ్రాయి, మైసమ్మ, పోచమ్మలకు పూజలు చేశారు. గ్రామంలోకి దుష్టశక్తులు ప్రవేశించకుండా, భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా గ్రామ పొలిమేరల్లో భూరుక కర్రలకు మామిడాకుల తోరణాలు కట్టి, సొరకాయలు, ఎండు మిరపకాయలు, కోడి పిల్లలను కట్టే సంప్రదాయాన్ని పూజారులు ఆచరించారు. ఈ ఆచారాలు గ్రామాన్ని అపాయాల నుంచి కాపాడతాయన్న నమ్మకం ఆదివాసీలలో ఉంది. అనంతరం పూజారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకునిసమ్మక్క-సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాజాతర ముగిసే వరకు ప్రధాన పూజారులు అత్యంత నిష్ఠతో పూజా కార్యక్రమాలు కొనసాగించనున్నారు.

**గద్దెల వద్ద రహస్య పూజలు** రాత్రివేళ మేడారం గద్దెల వద్ద తల్లుల సన్నిధిలో పూజారులు రహస్య పూజలు చేశారు. గద్దెల చుట్టూ అలికి, ముగ్గులు వేసి, పసుపు-కుంకుమలతో





దూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ జాగారం చేశారు. ఒకరికి ఒకరు శక్తిని పంచుకుంటూ అక్కడే రాత్రంతా గడిపారు. తెల్లవారుజామున మళ్లీ ఆలయాలకు చేరుకుని పూజా సామగ్రిని గుడుల్లో ఉంచి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చే బుధవారం నుంచి మహాజాతర ప్రారంభమై శనివారం వరకు కొనసాగనుంది. జాతర ముగిసిన తర్వాత తిరుగువారం పండుగ నిర్వహించనున్నారు. ఇప్పటికే భక్తుల రాక మొదలవడంతో మేడారం పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది. మండే-మెలిగే పండుగతో మేడారం మహాజాతరకు ప్రత్యేక శోభసంతరించుకుంది.

## వెంకటాపురం బస్ స్టేషన్ నుండి మేడారం మహా జాతరకు ప్రత్యేక బస్సులు.

**బస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత.**

**ములుగు జిల్లా బ్యూరో జనవరి 21( నంది పత్రిక )** మేడారం మహా జాతర సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం బస్ స్టేషన్ నుండి వెళ్లే ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నిలిపి ఉంచేందుకు, ప్రయాణికుల సౌకర్యార్థం బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జుమ్మిలాల్ పర్యవేక్షణలో, వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్మికులు ఆవరణను శుభ్రం చేశారు. పంచాయతీ కార్యదర్శి జి. ప్రవీణ్ ఆధ్వర్యంలో బస్ కాంప్లెక్స్ ఆవరణ శుభ్రం చేయించారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల పైపునుండి మహా జాతరకు విచ్చేసే ప్రత్యేక బస్సులతో పాటు, వెంకటాపురం కేంద్రంగా నిర్వహించే స్పెషల్ బస్సులకు, వెంకటాపురం బస్ స్టేషన్ ఆవరణ ను సిద్ధం చేశారు. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణం కలిగిన ఆర్టీసీ స్థలంలో, ప్రత్యేక బస్సుల ప్రయాణికుల సౌకర్యార్థం, మంచినీటి వసతి, మరుగు దొడ్లు ఇతర సౌకర్యాలు ప్రయాణికుల కు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, ఎంపీడీవో ఆదేశంపై పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ప్రత్యేక శ్రద్ధతో జాతరకు వారం రోజులు ముందుగానే ప్రత్యేక ప్రణాళికతో ప్రయాణికులకు సౌకర్యాలు లు కోసం నడుం బిగించారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com